# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




పాఠకులకు
క్రిస్ట్మస్
శుభాకాంక్షలు

Happy Christmas
&
Happy Holidays.

[redacted]

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID
[redacted] NJ

DECEMBER 1987

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565-8574
OUT OF NY CALL TOLL FREE: 1-800-331-7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

# కొత్త సభ్యత్వం

ఈ మధ్యే ఈ లోకంలోకొచ్చి
ఇవాళే ఇంటికొచ్చింది
ఈ పాప. మా పాప.

క్షయ సంవత్సరంలో పుట్టింది
క్షయ మెరుగని జాబిలి కూనలా.
ఆషాఢ మాసంలో పుట్టింది
వర్షామధువు చిందే మబ్బు గుత్తిలా.
కృష్ణ పక్షంలో పుట్టింది
శ్యామలాకాశంలో సిరివెన్నెలలా.
నవమినాడు పుట్టింది
నవ జీవన కావ్యానికి నాందిలా.
చల్లని సాయంకాలం పుట్టింది
మెల్లగా వ్యాపించే పూల పరిమళంలా.

జాతకం చూడాలా
జాబిల్లి ఉదయిస్తే?
మంచిదేనా అని అడగాలా
మబ్బు తొలకరిస్తూంటే?
వేరే శాంతి జరిపించాలా
వెన్నెలలు కాస్తూంటే?
తారాబలం బాగుండదూ
రమ్య కావ్యం రక్తి కడుతూంటే?
నామకరణం ఎందుకూ
సమ సౌమ్య సౌరభానికి?

దివి నుండి దిగి
వచ్చిన చిన్నారి దేవతకి
వెంటనే ఇంటిలో
జీవిత సభ్యత్వమిచ్చి
దీవించకుండా
మీన మేషాలు లెక్కించేవాళ్లని
ఏమనాలో తెలియదు నాకు.

—కె.గోదావరి శర్మ





GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
WE TRUST & RESPECT YOUR WORD WHY GO SOMEWHERE ELSE?
DO NOT SETTLE FOR LESS — BUY THE BEST

*37-08 74th Street, Jackson Heights, N.Y. 11372*


ఓ కుర్రాడు పాఠం చదువుతూ తన తండ్రిని అడిగాడు. "నాన్నా.... నాన్నా సింహం నోట్లో తల దూర్చడం అంటే ఏమిటి?"
"నేను మీ అమ్మతో కాపురం చెయ్యడం!"

"ఆ సుబ్బారావుని చూడు... అతనూ నీలాంటి ఉద్యోగమే చేస్తున్నాడు. నీ అంత జీతమే అతడికీ వచ్చేది. అయినా నీవేమో నెల తిరిగేసరికి అప్పులు మిగులుస్తున్నావు. అతనేమో ఎంతో కొంత బ్యాంకులో వేసుకుంటున్నాడు..." అప్పారావుని అతడి తల్లి చీవాట్లు పెడుతోంది.
"అవును మరి! నాలాగే వాడికీ గర్ల్ ఫ్రెండ్స్‌వుంటే వాడూ చేసేవాడు అప్పులు" ఉక్రోషంగా అన్నాడు అప్పారావు.

మ్యాకెర్ప్ తెలుగు కళాసమితి ఆధ్వర్యాన ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక [illegible] ప్రచురించిన పోటీలో రు.50 గెలుచుకున్న కార్టూను



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి: 4 డిసెంబరు, '87 సంచిక: 12

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళాసమితి

**Board of Trustees**
**1986-1988**

President
Dr. Rama K. Jonnada
(201)267-1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718) 461-5113

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821-4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

**Committee Chairpersons**

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390-4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201) 264-7422

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886-4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201)463-0876

We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

## మామూలు:

అప్పుడే 1987 వెళ్ళిపోతోంది. వచ్చే జనవరికి తెలుగు జ్యోతి ఆవిర్భవించి రమారమి నాలుగు సంవత్సరాలు కావస్తోంది. జ్యోతి వెలుగులను పాఠకులు, ఇంతకాలం అందిస్తున్న సహకారానికి, చూపిస్తున్న ఆదరాభిమానాలకి, మా కృతజ్ఞతలు. మునుముందు కూడా, "తెలుగుజ్యోతి" ప్రతీ నెల, రకరకాల వ్యాసాలతో, హాస్యంతో, శిల్పంతో మీకు అందివ్వాలనే మా ప్రయత్నం. ఆ ప్రయత్నంలో ఒక భాగంగా, ప్రతీ ఉగాదికి, ఆంధ్రజ్యోతి సమగ్ర వారపత్రికలో "మినీ కథల పోటీ" నిర్వహిస్తున్న సంగతి మీ అందరికి విదితమే! ఈ పోటీలకి, ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, ఆర్థికంగా మనం సహకరించాలి. ఈ విషయంలో మీ చేయూత అవసరం. మీ మీ విరాళాలను, సమితి కోశాధికారిణి గారికి అందివ్వగలరు.

TFAS, కార్యనిర్వాహక వర్గ సభ్యుల పేర్లు, వచ్చే నెల జ్యోతిలో ప్రకటిస్తాము.

పాఠకులందరికి, క్రిస్మస్ శుభాకాంక్షలు, happy holidays తెలియచేస్తూ

మీ
రామకృష్ణ జొన్నాద
(K.R.)

విషయసూచిక (INDEX)

క్రొత్త సభ్యత్వం .... K. గోదావరి శర్మ 3
Telugu Jyothi 20 Questions .......... Anu Kattoju 5
వైరుధ్యం (కథ) ... దాసరి శిరీష ...... 6
నా దేశం.. ఆ దేశం ... దాశరథి ...... 8
నీహారిక .... T.V. కాళిదాస్ ...... 9
అపోహ ... చక్రవర్తి ...... 9
Matrimonial ...... 10
Pen Pal Connection ...... 11
విందు ...... మధు చక్రవర్తి ...... 12
మెరుపులు ... డా॥ వేమూరి వేంకట రామనాథం ... 14
మేకమాంసం ... A. లక్ష్మీదేవి ...... 16
అమెరికా ఆంధ్రుడు ..... ఇందిర ...... 17
Maharshi Festival of music ...... 18
సంక్రాంతి వేడుకలు ...... 19
ఉషశ్రీ చెప్పిన సుందరకాండం ...... 20
ఉద్యోగం (కథ) .... సంఘమిత్ర ...... 23
కవికి చరిత్రయే .. మదిరాజు రంగారావు .. 25
గతనెల గళ్ళు నుడికట్టు ...... 25
గల్పిక ... విప్లవకారుడు ... K. కుటుంబరావు ... 26
Answers to Telugu Jyothi questions ...... 26
భావుకతకు భాష్యం .. అవధానుల విజయలక్ష్మి ... 27
హలో హలో అమ్మాయి ...... 29
వేషం ... K.V.L.N. ప్రసాద్ ...... 30
Ravana meets Bali ... Venkat Kanumalla ... 32
భారతంలోని చిన్నకథలు .. ప్రయాగ రామకృష్ణ ... 33

ADVERTISERS: 1.Ali Enterprises 21, 2.ATIF 2 3.B&A Securitie 4.Bankof Baroda 5; 5,Bank of India 28; 6.Century21 29 7.Coral & Jade 18; 8.Dama 7; 9.DataGuru X; 10.Delhi Palace 15; 11.Foster Labs X; 12.India Bazaar 8; 13. Jewels India; 3; 14.Kamala Enterprises 15; 15.Kasthuri Potharaj 19; 16.Krishna Vempaty 10; 17.Lakshmi Palace 14 18.lakshmi Vadapalli 29; 19.Madras Sari Center 24; 20. Murthy Mukkavilli 25; 21.Paul Rajan 25; 22.Prasad Gudavalli. 10 23.Priya Fabrics 22; 24.Radhika Nagubandi 25 25.R.K.Video 20; 26.Ramalakshmi Yerramilli 22; 27.Sapna Sarees 35, 28.Sam&Raj 36; 29.Sari Emporium 17; 30.Shobha Sarees 34; 31.Skyline Travels 11., State Bank of India 26 33.Thoga Viswam 9; 34.Vijaya Radhakrishna 9; 35.VRD Systems 20; Neetha Corals 14. 37. Chand Palace 19

ముఖచిత్రం
నాని

The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

Ad Rates: Full Page $300, ½Page $175, ¼ Page $100 per year.

# TELUGU JYOTHI'S TWENTY QUESTIONS AND ANSWERS

- ANU KATTOJU

1. Where is the safest place to be during a thunderstorm?
2. What is the temperature of the surface of the sun?
3. What is the most dangerous type of weather condition?
4. What is the speed of light?
5. Which planet is closest to the sun?
6. Which planet is the farthest from the sun?
7. Which was the first country to send a person into space?
8. What is the temperature of the surrounding air when lightning strikes?
9. How many different types of clouds are there?
10. What are the types of clouds named?
11. Which country is ranked number one sugar production?
12. What is India's rank in sugar production?
13. What is the speed of sound?
14. What is the formula for energy?
15. Who was America's 20th president?
16. Who was India's first president?
17. How far is the earth from the sun?
18. What are the two reasons that the stars appear to be twinkling?
19. What is the earth's crust made of?
20. What is the atomic weight of an element?

For answers see Page 26.

---

ఆఫీసరు అప్పయ్యకు మనోగర్వం ఎక్కువ. నెలకు రెండు రోజులు ఆఫీసుకు వచ్చే అప్పయ్య తను ఆఫీసరుననే అహం భావంతో క్రింది ఉద్యోగులను ప్రతి చిన్న విషయానికి కించపరుస్తూ ఉండేవాడు. మీకు ఇంతింత జీతాలు ఇవ్వటం దండగ. మీకెందుకండి జీతాలు ఇవ్వటం? మీ పని తనం బాగోకపోతే జీతం కట్ చేస్తాను అంటూ బెదిరిస్తూ గవర్నమెంటు వారు కాక అదేదో తన జేబులో నుంచి తీసి ఇస్తున్నట్లుగా మాట్లాడేవాడు.

అప్పయ్యకు సరైన గుణపాఠం నేర్పాలని అటెండరు అవతారానికి చిన్న ఉపాయాన్ని చెప్పారు ఆఫీసు స్టాఫ్ అంతా.

జీతాలు తీసుకునే రోజున—

ఆఫీసరు అప్పయ్య : అవతారం. జీతాల లిస్టులో నా పేరు ఎదురుగా రెవిన్యూస్టాంప్ ఎందుకు అంటించలేదు.

అవతారం : అయ్యా జీతాలు పుచ్చుకునే వారికి రెవిన్యూ స్టాంపుకాని ఇచ్చేవారు మీకెందుకయ్యా అది.

—జాబిల్లి, బెలగాం





**We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు. 150 గెలుపొందిన రచన

# వైరుధ్యం

దాసరి శిరీష

"అమ్మా! ఓమ్మా జరంత నీళ్ళు పోయింౘడి"

నెత్తిమీద పనిచేసేటప్పుడు కట్టుకున్న గుడ్డ తీసి దులుపుకుంటూ యాదమ్మ కేకేసింది. వెనకాలే పోచయ్య సన్నగా "గింత అన్నం పెట్టుౘడీ" అని తల్లికి వత్తాసుగా అరిచాడు.




స్కూటర్ బయటకు తెస్తున్న శ్రీధర్ వీళ్ళిద్దర్నీ చూసి మొహం చిట్లించాడు. ఒక్క రేఖ తప్పించి ఈ కాలనీలో మంచినీళ్ళు మాత్రం ఎవ్వరికీ ఎవ్వరూ పోయరు. ఏదో అనబోయి రేఖ అప్పటికే రెండు చెంబులతో నీళ్ళు తీసికొచ్చి యాదమ్మ పెద్ద చెంబు నింపడంతో కోపాన్ని దిగమింగి స్కూటర్ స్టార్ట్ చేశాడు. గేటు కూడా లాక్ చేసుకుని భర్త వెనకాల కూర్చుని యాదమ్మని దయగా చూస్తూ నవ్వుతూ కనుమరుగైంది రేఖ.

రేఖకేవో బుద్ధులు చెబుతూ స్కూటర్ స్పీడ్‌గా పోనిస్తున్నాడు శ్రీధర్. సగం మాటలు గాలిలో తేలిపోతూ సగం మాత్రం అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

'నీళ్ళకి చాలా కరువొచ్చింది. కరువు లేకపోయినా యాదమ్మలాంటి ఇటుకలు మోసే ఓ కూలి మనిషికి శ్రద్ధగా తాగడానికి నీళ్ళు పోసే ఉదారులు లేరు. అయినా ఆ మేస్త్రీ పాపం ఈ కూలి వాళ్ళందరికీ నీళ్ళు ఏర్పాటుచేయకూడదా? నిజానికి యాదమ్మా తనూ ఇద్దరూ పొట్ట చేత్తో పట్టుకుని బయటకు పరుగు తీస్తున్నవాళ్ళే. అయినా ఆ పరుగులో ఎంత తేడా?

'ఎక్కడ పని దొరికితే అక్కడికి చేరి తాత్కాలికంగా డేరాలేసుకుని బ్రతికే యాదమ్మలాంటి వాళ్ళు పిల్లల్ని కంటారు కాని తామున్న దుర్భరమైన పరిస్థితుల నుంచి జ్ఞానంగా ఆలోచించి ఆ పిల్లల భవిష్యత్‌కి కొత్త మార్గాలు వెతకలేరు. వాళ్ళ బ్రతుకుల్లో అపసవ్యత పాపం వాళ్ళకే ఆలోచనా నేర్పదు కదా? తన కొడుకు వయస్సు వాడే ఆ పిల్లాడు గిన్నె పట్టుకుని...'

"దిగు దిగు ఆఫీసొచ్చింది" స్కూటరాగడంతో ఛెంగుమని దిగి హడావిడిగా లోపలికి పరిగెత్తింది రేఖ. 'పిచ్చిది' అని నవ్వుకుంటూ తన ఫాక్టరీకి మళ్ళించాడు శ్రీధర్ స్కూటర్‌ని.

రేఖ, శ్రీధర్ వెళ్ళిపోయాక ఆ గేటు బయటనే ఓ చెట్టు ముందు కూలబడి పిల్లాడితో పాటుగా తనూ రెండు ముద్దలు తిని కడుపు నిండా నీళ్ళు తాగింది యాదమ్మ. యథాలాపంగా కాళ్ళు చాపుకుని గేటు లోపలికి చూసింది. తీగ మీద బట్టలన్నీ ఆరేసి వున్నాయి. నీలం రంగు చారల దుప్పట్లు రెండు చప్పుడు చేసుకుంటూ బాగా ఎగురుతున్నాయి. అవి చూస్తుంటే తను మొన్న పోగొట్టుకున్న గొంగళి, గోనెపట్టాలు, చిరిగిన పాత రగ్గూ గుర్తుకొచ్చి నిట్టూర్చింది. సలి కాగలేని భాడకా తను పనికి బోవంగనే అన్నీ సుట్టబెట్టుకుని పోయిండు. "మీ అక్కకి ఆటలే దప్ప ఇంటి సంగతి తెల్వదామె" లేచి బిరబిరా నడుస్తూ తిట్టుకోసాగింది.

"ఎవురే!దొంగోడేగా అన్నీ నూకిండు" తల్లితో సమానంగా నడవడానికి ఎగిరెగిరి గంతులేస్తూ అన్నాడు పోచయ్య. ఆమేదో గొణుక్కుంటూ తను పనిచేసే చోటుకి బోయి గమేళా నిండా ఇసక పోసుకుని సిమెంటు కలుపుతున్న చోటుకి నడిచింది. అంత పనిలోనూ ఎగురుతున్న దుప్పట్లు

## రచయిత్రి స్వపరిచయం



బాల్యం బంటుమిల్లి, విజయవాడలలో గడిచింది. హైస్కూలు చదువు విజయవాడ సి.వి.ఆర్. స్కూల్లో, కాలేజీ చదువు యస్సారార్‌లోను జరిగాయి. ఉద్యోగ రీత్యా కూడా ఓ ఆరేళ్ళు విజయవాడలోనే వుండిపోవడం వల్ల విజయవాడన్నా, ఏలూరు రోడ్డన్నా, అక్కడి స్నేహితులన్నా హృదయంలో ఓ పక్షపాతపు పులకింత నాకు కలుగుతూ వుంటుంది. ప్రస్తుతం హైదరా బాద్‌లో బాలానగర్ బ్రాంచిలో బ్యాంకాఫ్ ఇండియాలో ఉద్యోగం. వ్రాసే అలవాటు చాలాకాలంగా వున్నా రచనకీ రచనకీ మధ్య వ్యవధి బాగా వుంచడం ఓ. నిర్లిప్తమైన అలవాటు నాకు. సాహిత్యమనేది ఓ సంస్కార వంతమైన సాంఘిక బాధ్యత. కళాత్మకమైన మానసిక చైతన్య దీపిక. కాని దురదృష్టవశాత్తు వ్యాపార ధోరణిలో ఎంత వికృతంగా తయారయి సమాజానికి కాలుష్యాన్ని అందిస్తూ వుందో కొత్తగా చెప్పనక్కరలేదు. పాఠకుల అభిరుచి అనే ఆత్మవంచనలోంచి బయటపడితే సాహిత్య విలువలు రక్షింపబడతాయి.

ఇద్దరు పిల్లలు. పేర్లు అరుణ్, అపర్ణ. భేషజాలు తెలియని స్నేహితులు, పాత పాటలు, ప్రకృతి దృశ్యాలు నా ఇష్టాలు.

— దాసరి శిరీష, హైదరాబాద్

కనిపిస్తూ కవ్విస్తూ మనసుని బాధ పెడుతున్నాయి. మిట్ట మధ్యాహ్నం వరకు పనిచేసి, బిడ్డకి పాలిద్దామని గుడిసె వైపుకి నడిచింది. పైన నెత్తి కాలుతూనే వుంది. చుట్టూరా ఉండీ ఉండీ చలి గాలు లొస్తున్నాయి. గుడిసెలో పది నెలల బిడ్డకి పాలిచ్చి, 'ఈ రాత్రి పిల్లలకు ఏం కప్పదునా!' అని విచారిస్తూ పిల్లని గుడ్డ ఉయ్యాల్లో వేసింది. దూరంగా ఆడు తున్న పెద్ద కూతుర్ని పిల్చి రెండు తగల్నిచ్చి, గుడిసెలో పిల్ల దగ్గర కాపలా వుంచి మళ్ళీ పనికి బయల్దేరింది. దారిలో మళ్ళీ ఆ గేటే... ఆ ఇంటి మీదుగానే పనికి పోవాలి. గేటుదగ్గరాగి దూరంగా వున్న నిమ్మచెట్టుని చూస్తూ 'కాయలు బాగుండయ్యి. ఆ యమ్మ మంచిది! అడిగితే ఇచ్చేడి దుండె' అనుకుంటూ కరివేపాకు చెట్టుని చూసింది. కదలబోతుండగా గాలితో ఆడుకుంటున్న దుప్పట్లు అల్లరిగా పిలిచాయి. నిలబడిపోయి బట్టలవైపే చూస్తూ 'ఒక్క దుప్పటు తీసుకుందునా? పోరలు సలికాగలేరు. ఆయమ్మకేం దక్కువ? ఇది బోయినా ఎంటనే తెచ్చుకునేటందుండె. సంటిబిడ్డ పెయ్యికి ఎంత కష్టం?' ఆశగా చూస్తూండిపోయింది.

యాదమ్మ చుట్టూ చూసింది. మధ్యాహ్నం కావడం వల్ల ఎవరూబయట తిరగడంలేదు. అందరిళ్ళ తలుపులూ మూసేసి వున్నాయి. ఇళ్ళన్నీ దూరదూరంగా వున్నాయి. ఏం జరిగినా తొంగి చూసి అదిలించే పరిస్థితి లేదక్కడ. యాదమ్మకేదో తెగింపు కలిగి పొట్టిగా వున్న ప్రహరీ మీద కెక్కి లోపలికి దిగింది. కులాసాగా, సరదాగా ఆగి ఆగి అన్నీ చూసుకుంటూ ఇల్లు వెనకభాగం ఎలా వుంటుందో చూద్దామని పెరడులోకి వెళ్ళింది. అక్కడ కనబడ్డ దృశ్యం చూసి నిర్ఘాంతపోయింది.

దుబ్బు తలతో, మాసిన బట్టలతో వున్న ఓ ఇరవయ్యేళ్ళ కుర్రాడు పనిమనిషి త్వరగా వస్తుందని బాత్‌రూంలో రేఖ వదిలిన అంట్ల గిన్నెలన్నీ మూట గట్టుకుంటున్నాడు. మధ్య మధ్య బాత్‌రూం నుంచి వంట గది కున్న ద్వారం తెరవడానికి ప్రయత్ని స్తున్నాడు. యాదమ్మ తెప్పరిల్లి "ఎవ్రడా దొంగ భాడకావ్?" అంటూ జుట్టు పట్టుకుంది. వాడు ఎర్రబడ్డ కళ్ళతో నిర్లక్ష్యంగా చూశాడు. ఉర్దూలో ఏదో మాట్లాడుతూ లేచి సంచి భుజానికి తగిలించు కున్నాడు. కోపంగా ఊగిపోతూ వాడిమీద కల బడింది. ఒక్క తోపు తోసి లాఘవంగా గోడెక్కి దూకబోయాడు. మెరుపులా అతని కాలు పట్టుకుని "ఓ యన్నో రండ్రి... ఆయమ్మ కొలువుకి బోతే నక్కలా వచ్చి అన్నీ దోసుకుబోతుండు. సెట్టుకు కట్టేసి బాదాలి జల్దీ రండ్రీ..." అని తాపీ పనిలో వున్న వాళ్ళందరికీ వినబడేలా కేకలేయసాగింది.

తెలుగు జ్యోతి - చదవండి - చదివించండి.




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

If you are not happy with your current I.R.A., Keough T.D.A and other retirement investments performances or for new accounts read further and direct your inquiries to me. While no one can accurately predict the future, past performance may be a guide.

The return on NML variable annuity contracts during 1986 was generally very good. Using the current series of Account B contracts as an example, the increase in the accumulation unit values was as follows:

**Northwestern Mutual Life**
**The Quiet Company**

ONE FUND PERFORMANCE

| | ACCOUNT B | |
|---|---|---|
| | 12/31/85 thru 12/31/86 | 12/31/81 thru 12/31/86 |
| Stock Division | 18.52% | 14.79% |
| Bond Division | 16.49% | 17.27% |
| Money Market Division | 5.11% | 7.81% |
| Multiple Investment Division | 17.23% | 15.20% |

## దాశరథి స్మృతి:

స్వాతంత్ర్య యోధుడు, బహుభాషా వేత్త, మహా వక్త, కవి, కథకుడు, నాటక కర్తగా తెలుగు ప్రజానీకానికి సుపరిచితులైన కళాప్రపూర్ణ డా॥ దాశరథి కృష్ణమాచారి గారు గత నవంబరు 5వ తేదీన దివంగతులైనారని తెలియ చేయడానికి చింతిస్తున్నాము. అప్పటికి ఆయన వయస్సు 62 సంవత్సరాలు. బాల్యంలో కడు చిన్న వయసులోనే కవితలు వ్రాయడం ప్రారంభించిన దాశరథి, అయిదు దశాబ్దాలకు పైగా తెలుగు సాహితీ ప్రపంచానికి, చలనచిత్ర రంగానికి ఎనలేని సేవ చేశారు. వారి సాహితీ పరిమళం గుర్తింపుగా జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు ఆయనను వరించాయి. అందులో ముఖ్యంగా, ప్రధానమంత్రి తామ్ర పత్ర సన్మానము, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమానం వారి కవితా గరిమకు తార్కాణాలు. దాశరథి కలం నుండి వెలువడే ప్రతీ కవితలోనూ, తెలుగుతనం, తెలుగు సంస్కృతి అతిస్పష్టంగా అగుపిస్తాయి. మహాకవి దాశరథి ప్రజాకవి కూడా! ప్రజలే అతనికి చైతన్యమూర్తులు. భారత స్వతంత్ర పోరాటంలో, విశాలాంధ్ర అవతరణలో, హైదరాబాదు స్వతంత్ర సమరంలో, మృత్యువును సైతం ధిక్కరించి కృషి సలిపిన ప్రజాబంధువు దాశరథి. "జనం మనం, మనం జనం, జనం వేంది మనం వేం" అంటుంది దాశరథి గారి కలం. దాశరథి మరణం తెలుగు లోకానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు తెలుగు కళాసమితి సంతాపాన్ని అందచేస్తోంది.

"ఏ దివికో ఎగిసిన పారిజాతం - ఈ దివిపై కురిసిన కవితారజం".

## నా దేశం ఆ దేశం

డా॥ దాశరథి.

మతం మరిచి పోగలను
గతం విడిచి రాగలను
భారతీయుడను నేనని
పరవశించి పోగలను

పాతికేండ్ల స్వాతంత్ర్యం
జాతిని మల్చేసింది
ప్రపంచ పటంలో మనకు
ప్రత్యేకత వచ్చింది.

నా దేశం ఆ దేశం
నాకు మరపురాదు
"తిండి, గుడ్డ, ఇల్లూ
ఉండనివాడుండరాదు"

రుజ నుండి, క్షుధ నుండి
ప్రజలు ముక్తి పొందాలి
నిజమైన స్వాతంత్ర్యం
ప్రజ సంపాదించాలి.

నా దేశం, ఆ దేశం - నాకు మరపురాదు.

[డా॥ దాశరథి, ఆలోచనా లోచనాలు
కవితా సంపుటి లోని ఒక పుట నుండి]


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

**NEW YORK**
42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

## నీహారిక

T.V. కాళిదాస్, గుంటూరు.

ఒక చందమామ ఆకాశంలో వెలుగుతోంది
ఒక చెట్టు కొమ్మ ఊగుతోంది
ఒక గాలి తెమ్మెర నా భుజం మీద
తలవాలుస్తోంది

ఒక మల్లిక నను ఊ కొట్టమంటూంది
ఒక సారిక నను జో కొట్టమంటూంది
ఒక నవ్వుకై నా ఊపిరి తపిస్తుంది
ఒక తరంగం నాలో ఉవ్విళ్ళూరుతూంది
ఒక నిన్న నన్ను విసిగిస్తుంది
ఒక నేడు నన్ను పరీక్షిస్తుంది
ఒక రేపు, బహుశ నాకై ఎదురుచూస్తుంది

## అపోహ

ప్రియమైన చిరంజీవి సుదీప్తికి

ఆశీస్సులు!

నీ ఉత్తరం అందింది. నీవు చాలా ఆందోళనపడుతున్నట్లు నీ లేఖ స్పష్టంగా చెపుతూంది. అల్లుడు ట్రాన్స్ఫర్ అయి పూనా వెళ్ళి అర్థ సంవత్సరం గడిచినా నిన్ను, పిల్లలను ఇంకా ఏలూరులోనే ఉంచారని కదా నీ బాధ. యిల్లు లేకుండా మీ అందరినీ తీసుకెళ్ళి ఎక్కడ ఉంచేటట్లు! వాస్తవం నీకు తెలియదమ్మా!

నీవు చిన్నదానివి- 1962లో నాకు పూనా బదిలీ అయినప్పుడు నేను అద్దె ఇంటి కోసం ఎన్ని తిప్పలు పడ్డానో! ప్రతిరోజూ బజార్లు పట్టుకు తిరగటం. తెలిసిన వాళ్ళందరినీ కలవటం. ఇంటిని గురించివాకబుచెయ్యటం. కాళ్ళు యీడ్చుకుంటూ లాడ్జికి చేరటం. అద్దె యీక్షువల్ల ఎక్కువ మొత్తంలో డిపాజిట్ యిస్తేనే యిల్లు అద్దెకు కుదిరేది...ఒకసారి ఇంట్లో చేరితే వాళ్ళను ఖాళీ చేయించటం బ్రహ్మప్రళయం. కోర్టుకు వెళ్ళినా తీర్పు అద్దెకు ఉన్న వాళ్ళ తరుపునే. మరి తెలిసి నిప్పుతో ఎవరైనా తలగోక్కుంటారా! అందుకే పూనాలో "పిల్ల దొరుకుతుందేమో కాని, ఇల్లు దొరకదని" సామెత.

పూనా సాంస్కృతిక కేంద్రం. పట్టణం పచ్చని మొక్కలతో చాలా అందంగా ఉంటుంది. విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. చుట్టూ కొండలతో చక్కని వాతావరణం. మరాఠీ డ్రామాలు చాలా ప్రసిద్ధి. మనుష్యులు నెమ్మదస్తులు. మంచివాళ్ళు. అందరూ తెల్లగా. ఎత్తుగా. బలిష్టంగా వుంటారు. అందుకే ఎక్కువమంది పూనాలో స్థిరపడి పోతారు.

బొంబాయి చాలా దగ్గర (192 కిలో మీటర్లు) ఇక్కడకూడా చాలా వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా కిర్లోస్కర్. ఫిలిప్స్. మఫత్ లాల్ ఎంతో మందికి ఉద్యోగాలు సమకూర్చుతున్నాయి. 'పార్వతి అమ్మ' వారి గుడి దగ్గరనుంచి పట్టణం మొత్తం చూడవచ్చు. సరస్‌బాగ్. శంభోజీపార్కు- జంగిల్ మహరాజా గుడి - పాతాళేశ్వరాలయం - పూనా యూనివర్సిటీ. ఫెర్గూసన్ కాలేజీ. బాలగంధర్వ థియేటరు. శనివార వాద యింకా చాలా ప్రదేశాలు చూడతగ్గవి పూనాలో ఉన్నాయి.

పూనాకు దగ్గరలో సింహగడ్ కోట- పింపిరి - లోనావాలా - షిర్డి సాయిబాబా- అజంతా - ఎల్లోరా - గోదావరి పుట్టుక - నాసిక్ - త్రియంబకం (జ్యోతిర్లింగం)- మహాబలేశ్వర్ (కృష్ణానది ఇక్కడి నుంచి మొదలవుతుంది) కొల్హాపూర్‌లో మహాలక్ష్మి గుడి యింకా ఎన్నో చారిత్రాత్మకమైన స్థలాలువున్నాయి. ఇక్కడ ఎన్ని సంవత్సరాలువున్నా నిత్యనూతనంగా ఉంటుంది. నిజానికి తెలుగు-మరాటీ సంస్కృతి ఒక్కటే. చలికాలంలో "పార్వతి గుడి" దగ్గరవుంటే కాలం ఎట్లా గడిచిపోతుందో మనకే తెలియదు.

పూనాలో చాలా మంది తమ ఇళ్ళను లాడ్జీలుగా మార్చి ఉద్యోగస్థులకు అద్దెకు ఇస్తుంటారు. ముఖ్యంగా ఎక్కువ అద్దె వస్తుందని ఒంటరిగా ఉంటే త్వరగా ఖాళీ చేస్తారని. ఇంకా 'బుధవారపు పేట' ఉంది. అంత పెద్ద పట్టణంలో అన్ని సౌకర్యాలు ఉన్న చోట అల్లుడు ఏదో అవుతాడని కదా నీ అపోహ. ఆత్మస్థయిర్యం లేకుంటే చెడిపోవటానికి పూనే కావాలా- ఎక్కడైనా ఒక్కటే: ఆంధ్రా పారిస్ 'తెనాలి' చాలదా.

దేశంలో నల్లధనం మూలుగుతూవుంది. బొంబాయి నుంచి వచ్చి చాలా మంది ఎప్పుడో ఉండటానికి యిప్పుడే ఇల్లు కట్టుకొని తాళం వేసుకొని ఉంచుతున్నారు. ప్రభుత్వం పాలకులకు పరిస్థితి అవగాహన అయినా వాస్తవం గ్రహించరు. అద్దెయాక్టు మార్చరు. పెద్ద ఎత్తున గృహ సముదాయం కట్టరు. (నిర్మించరు). ప్రభుత్వ సంస్థలు తమఉద్యోగులకు క్వార్టర్సు యివ్వాలని పూనాలో ఇంటికి ఇబ్బంది అని తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు ఏమీ పట్టించుకోరు. ఈపరిస్థితులలో నీ'అపోహ' వాస్తవంకదా!

ఈ లేఖ ముగించే ముందు — అల్లుడు త్వరలో అద్దె యిల్లు తీసుకుని నిన్ను, పిల్లలను తీసుకెళ్ళి పూనాలో సుఖమయ జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ—

ప్రేమతో
నాన్న
రఘురామ్

తెనాలి
1-3-84

—చక్రవర్తి

Live the good life.
**THE EQUITABLE**
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR
New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE

**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854
**(201) 981-1399**

MATRIMONIAL:

THIS IS A COMMUNITY SERVICE OFFERED BY TFAS. TFAS NOR ITS EXECUTIVE COMMITTEE, BOARD OF TRUSTEES OR ITS MEMBERS ARE NOT RESPONSIBLE FOR ANY CONSEQUENCES THAT MAY ARISE OUT OF THIS SERVICE. . . . . . . TFAS.

Correspondence Invited :

MX1) For a brahmin gentleman, 31 years highly qualified, working in NYC, US Resident; from well educated brahmin girls in US. Please call Mrs. Girija at (609)799-6303.

MX2) For a brahmin gentleman, 32 years, 5'6" tall, highly qualified, working in US; from educated brahmin girls of 25-28 age. Please call Mrs. Sarada at (417)883-8590.

MX3) For Andhra Vysya Engineer, 26 years, 5'11" tall, working in India; from attractive US immigrant/citizen girls under 25 years. Please call Mr. Chetty at (301)667-1316.

MX4) For Brahmin gentleman, 26 years, BS(EE), employed in Vizag, India; from US immigrant/citizen girls.Please call Dr.Swarna at (714)625-5810.

MX5) For a arya vysya gentleman, 26 years, 5'5" tall, Dentist,presently residing in US; from educated US immigrant/citizen girls. Please call Dr. Vinod at (312)921-3191.

MX6) by US citizen sister for her handsome Naidu brother, 31 yrs, 5'11" tall;fair;MSc,PhD;presently living in India. Please call (606)439-1680.

MX7) For a brahmin gentleman, 28 years, 5'10" tall, working in NYC,well qualified; from educated US immigrant/citizen brahmin girls. Please write to address given below.

MX8) For a naidu gentleman, 30 years, 5'8" tall, US resident, working in NYC; from educated girls. Please write to the address given below.

FX1) For a well educated brahmin girl, 30 years, 5'1" tall, working in NYC, US resident; from well educated brahmin gentlemen in US. Please write to the address given below.

FX2) For a well educated brahmin girl, 25 years, 5'4" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX3) By parents for their beautibul 27 years daughter, 5'2" tall, B.A; presently residing in US;from well settled US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX4) For a well educated brahmin girl, 21 years, 5'2" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX5) For a highly qualified brahmin girl, 24 years, 5'5" tall, well employed, US citizen; from well educated brahmin gentlemen. Please write to the address given below.

FX6) For a well educated brahmin girl, 24 years, 5'4" tall, US citizen; from well qualified brahmin gentlemen. Please write to address below.

FX7) For a well educated brahmin girl, 23 years, 5'1" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX8) For a well educated telugu girl, 27 years, 5'1" tall, US citizen; from educated telugu gentlemen. Caste no bars. Write to address below.

FX9) For a well educated brahmin girl, 24 years, 5'3" tall, student; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please call Mrs. Usha at (919)848-9641.

FX10) For well educated brahmin girls aged 23 and 22 years, 5' & 5'2" tall respectively, presently living in US; from well settled brahmin gentlemen. Please call Mrs. Sailaja at (714)623 3666.

Address for Correspondence :
TFAS Matrimonial Service, 13630 Sanford Ave #1E, Flushing, NY 11352.


WITH BEST COMPLIMENTS FRO

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412,1 Hanson Pl
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

Krishna M. Vempaty
ATTORNEY AND COUNSELLOR AT LAW

All legal services including
Discrimination, Real Estate, Wills, Estat
Accidents, Family Law & Immigratio

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

## TELUGU JYOTHI PEN PAL CONNECTION

We are starting this column to facilitate for the youngsters to know about the people and the happenings all over the United States and India too. Once we receive the following declaration completed and duly signed, we will publish the names in Telugu Jyothi. You can write to them provided that you have also sent in the signed declaration. .. Editor

---

### DECLARATION

NAME:____________________________; BIRTH DATE:____________________________

ADDRESS:________________________________________________________

HOBBIES:________________________________________________________

I ____________________________ am participating in the Telugu Jyothi Pen Pal Connection. I agree that Telugu Jyothi, TFAS or any members of the Society are not responsible for any of the outcomes that may arise because of this column.

DATE:________________ SIGNATURE:____________________________

Children under 18 wishing to participate in this Pen Pal Connection must have the signature of a parent or guardian.

I understand the above conditions and do not have any objection for ________________ to participate in the Pen Pal Connection.

DATE:________________ SIGNATURE OF A PARENT OR GUARDIAN________________________

Please mail to (including a stamp): Telugu Jyothi Pen Pal Connection<br>c/o Anupama Kattoju, 2 Sockman Boulevard<br>Mahwah, NJ C7430

Good Luck.........Welcome...........Good Luck...........Welcome............. Good Luck....


I A T A

With Best Compliments From

"For a fare deal ........" dial

"మీ ప్రయాణసౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"....................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:*
*Mr.VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

# విందు

ఎర్రటి టొమేటో రంగు టొయోటా కారు ఆ పోర్టికోలోకి మెత్తగా జారి, చిన్న పాటి కుదుపులతో ఆగీ ఆగంగానే...... ఎర్రటి కుచ్చు తలపాగాతో— ఎర్రటి దుస్తులతో పహాను లా ఉన్న దర్వాన్ ఒబిడియంట్ గా ఎడం చేత్తో కారు తలుపు తెరుస్తూ, సైమల్టేనియస్ గా కుడి చేత్తో సెల్యూట్ చేస్తూంటే, కారులోంచి అలసిన హుందాతనంతో దిగి లోనికి నడిచాడు అరుణ్ ఘోష్.

అతనితోపాటు అతని వెనకే ఓ చేత్తో బ్రీఫ్ కేసూ — మరో చేత్తోఆఫీసు ఫైల్సూ పట్టుకు దిగిన అప్పలరాజు, ఓ సారి, తలెత్తి పైకి చూశాడు; చుక్కల్ని అంటుతున్నట్టున్న, ఆ అయిదునక్షత్రాల, అయిదయిదుల, యిరవైఅయిదు అంతస్తుల హోటల్‌భవంతిని. అతడి ఎడమ చేతిలో ఉన్న అరిస్టోక్రాట్ బ్రీఫ్ ఖరీదైనదే అయినా— కుడి చేతిలోని ఆఫీసు ఫైల్సులో కోట్ల రూపాయల లావాదేవీలున్నా— అతగాడు 'ఆఫీసు బోయ్' అప్పలరాజులానే అగపడుతున్నాడు గానీ, ఆరు నిమిషాల్లో, ఆరు కోట్ల రూపాయల కాంట్రాక్టు సంపాదించిన అరుణ్ ఘోష్‌లా లేదు.

పాలరాతి గచ్చు మీదుగా నడిచి, లిఫ్ట్ రూమ్ లోకి వెళ్లాక— లిఫ్ట్ కదలడం మొదలవ్వగానే— అప్పలరాజు గుండె స్పందనలో— రక్త ప్రసరణలో ఓ విధమైన మార్పు ప్రారంభమైంది...... ఏదో అగాధంలోకి జారిపోతున్నట్టూ...... ఆకాశంలో తేలిపోతున్నట్టు పరస్పర విరుద్ధ అనుభూతుల్ని ఏక కాలంలో అనుభవించాడు. లిఫ్ట్ దాటి, అరుణ్ ఘోష్‌తో పాటు ఆరువందల అయిదో నెంబరు గదిలోకి ప్రవేశించేసరికి— అప్పుడే ఉతికి, చలవ చేసి, యిస్త్రీ చేసిన గ్లాస్కో పంచెమీద నడుస్తున్నట్టు కాళ్లు తడబడ్డాయి అప్పలరాజుకి, గ్లాస్కో పంచెను మించిన, ఎన్నో రెట్ల ఖరీదైన లక్నో తివాచీపైన పాదాలు మోపేసరికి.

అప్పలరాజుకి ఆ క్షణం— అనకాపల్లిలో గుంటలు పడ్డ తమ పూరి గుడిసె గుర్తొచ్చింది. ఆ గుడిసెలో గుంటలు పడ్డ కళ్లతో, వెన్నంటేన డొక్కల్తో, బితుకు బితుకుమనే అమ్మా నాన్నా...... అప్ప చెల్లెళ్లూ... అన్నదమ్ములూ గుర్తొచ్చారు.



మధు చక్రవర్తి....

ఒకే నేలపై, ఒకేలా పుట్టిన ఈ మనుషుల బ్రతుకుల్లో ఈ తేడాలెందుకొచ్చాయో అతడి గాడి మేధకు అందని విషయం. అతడికి తెల్సిందల్లా లోకంలో పాప పుణ్యాలున్నాయనీ— ఈ లోకం విడిచి, కాటికెళ్లి, కాలిపోయాక— ఎక్కడో మరో లోకాల్లో స్వర్గం నరకం ఉన్నాయనీ— పాపం చేసుకుంటే నరకానికెళ్తారనీ— పుణ్యం చేసుకుంటే స్వర్గానికెళ్తా రని; అంతేగాని బ్రతికుండగానే భువిని స్వర్గ ధామం చేయడమెలాగో చెప్పిన, 'మార్క్సు' తెలీదు 'ఎంగిల్సూ' తెలీదు.

ఆ ఎయిర్ కండిషన్డ్ గదిలో బ్రీఫ్ కేసూ ...ఫైల్సూ పెట్టాక అరుణ్ ఘోష్‌కి సెల్యూట్ కొట్టాక, గదిలోంచి బయటపడ్డాడు అప్పల్రాజు.

ఎర్రటి కొబ్బరి పీచు తివాచీ పరచిన కారిడార్ గుండా నడిచి, బార్ అండ్ రెస్టారెంట్ హాలు పక్కగా నడుస్తూ లోనికి తొంగి చూసాడు అప్పల్రాజు. లోపల మందంగా మసగ్గా పరచుకున్న డిమ్ లైటింగ్, తమ గుడిసెలోని గుడ్డి దీపం వెల్తురిలా కనిపించింది. లోన వినిపిస్తున్న వెస్ట్రన్ మ్యూజిక్... అమ్మవారి జాతర్లో పూనకం అరుపుల్లా వినిపించాయి. ఆ గుడ్డి వెల్తుర్లో... ఆ పిచ్చి అరుపుల మధ్య భోజనం చెయ్యడంలో ఉన్న ఆ ఆనందమేమిటో అప్పల్రాజుకి అవగతం కాలేదు. అతగాడిని యింకా ఆశ్చర్యపరచిన విషయం— పెళ్లాం పక్కన ఉండగానే మొగుడు తాగడం— పిల్లల ఎదురు గుండానే మొగుడు పెళ్లాలు కలిసి తాగడం... ... అప్పుడు అప్పల్రాజుకి, అప్పుడప్పుడు యింటికి తాగొచ్చే తండ్రిపై అమ్మవారిలా విరుచుకుపడే తల్లి గుర్తొచ్చింది. అయితే అక్కడ అతడికి ఆసక్తిని కలిగించిన అంశం... వాళ్లు తినే పదార్థాలు... అవి మామూలు తను తినే వంటకాల్లా కాకుండా, ఏదో కొత్తగా— వింతగా తనకు తెలీని రూపాల్లో తనకు తెలియని పేర్లతో ఉన్నాయి. అప్పల్రాజుకి జిహ్వ జివ జివలాడింది. ఒక్కసారన్నా అలాంటి తిండి తినాలనిపించింది. అయితే అందుకు కనీసం ముప్ఫై— నలభై రూపాయలన్నా ఉండాలి. ఓసారి, అరుణ్ ఘోష్ ఆఫీసులోనే ఉండిపోతే మధ్యాన్నం భోజనం తను ఇక్కడ్నించే తీసుకెళ్లాడు. అప్పట్నించే అతగాడిలో ఆ కోరిక స్థిరపడి పోయింది.

అప్పటికి అక్కడ్నించి కదిలి, అలవాటు ప్రకారం నాయర్ హోటల్‌కి వెళ్లి — కప్పు సాంబారు భోజనాన్ని కడుపులో సర్దుకుని, ఆరుబైట అరుగుమీద, పక్క పర్చుకుని, దూరంగా ఎత్తుగా రంగురంగుల నియాన్ బల్బుల్తో కాంతులీనుతున్న అయిదు నక్షత్రాల హోటల్ని చూస్తూ, ఆలోచిస్తూ ఉండిపోయాడు, అంత డబ్బు కూడబెట్టడం ఎలాగా అని.

* * *

పదిహేను రోజులు తిరిగేసరికల్లా, అప్పల్రాజు ఎదురు చూసిన రోజు వచ్చింది. ఆ రోజు అప్పల్రాజు జేబులో ముప్ఫై అయిదు రూపాయలున్నాయ్. అయితే అంత డబ్బు పోగు చేయడానికి అతగాడో ప్రణాళిక తయారు చేసుకోవాల్సి వచ్చింది. ఆ ప్రణాళిక ప్రకారం రోజూ ఉదయం టిఫిన్ మానేసి, కేవలం టీ మాత్రమే తాగడం— మధ్యాహ్నం మాత్రం మామూలుగా కప్పు భోజనం... రాత్రి మటుకు భోజనం మానేసి, ఓ 'బన్ను'తో సరిపెట్టుకోవడం... అలా ఓ పద్ధతి ప్రకారం అర్ధాకలితో అనుకున్న డబ్బును ఆదా చేయ గలిగాడు.

ఆ రాత్రి ఉన్న బట్టల్లోంచి, రంగు వెలిసిపోనివీ, చిరుగుపట్టనివి ఎంచుకొని యిస్త్రీ చేయించి మరీ వేసుకెళ్లాడు అప్పల్రాజు ఆ స్టార్ హోటల్‌కి. అయితే పోర్టికో లో దర్వాన్ అప్పల్రాజుకి అరుణ ఘోష్‌కి చేసినట్టుగా చెయ్యెత్తి సెల్యూట్ చెయ్యలేదు. అప్పల్రాజుకి లోపం ఎక్కడుందో అర్థం కాలేదు.

తన లోనా? తన బట్టల్లోనా?? తన బతుకులోనా???

రెస్టారెంటు హాల్లో కూర్చున్నాక— చేతుల్లేని జాకెట్టుతో— చేతిలో పెన్ను పుస్తకంతో— భుజాల వరకు కత్తిరించుకున్న జుట్టుతో— పాలరాతి బొమ్మలా— పాలకోవాలా ఉన్న ఓ అందాల బొమ్మ— అప్పల్రాజు టేబిల్ దగ్గరగా వచ్చి, యింగ్లీషులో ఏదో గొణిగింది. అరవ డబ్బింగు సినిమాల్లో హీరోయిన్ మాటల్లా— ఆమె పెదవుల కదలికకూ— ఉచ్చారణకూ ఏమాత్రం పొంతన కుదరడం లేదు. అర్థమయింది పదవ తరగతి అయిదుసార్లు తప్పిన అప్పల్రాజుకి. మెనూ కార్డు ప్రటమ్మన్నాడు సాధ్యమైనంత వరకూ అరుణ్ ఘోష్‌ని అనుకరిస్తూ. వెయిటర్ మెనూ పట్టుకొచ్చాక దాన్ని పట్టి పట్టి మరీ చూసాడు. అందులో రాసినవన్నీ తనకు తెలిసిన 'ఎబీసీడీ'లే అయినా, ఆ వంటకాల పేర్లు ఓ పట్టాన కొరుకుడు పడ్లేదు అప్పల్రాజుకి. అందుకని వంటకాల పేర్లు ముందు చూడకుండా వాటి రేట్లు చూసి, ముప్ఫై అయిదు రూపాయల లోపున్న నాలుగైదు వంటకాలను సెలెక్ట్ చేసాడు. వాటిల్లో "మిక్స్‌డ్ గ్రిల్డ్ అమెరికన్ హౌస్" అనేది వంటకం పేర్లా కాకుండా ఏదో పెద్ద అమెరికన్ భవంతి పేరులా గమ్మత్తుగా ఉండడంతో దాన్నే ఆర్డరు చేసాడు. అయితే ఆ లేడీ స్టీవార్డు కూడా గమ్మత్తుగా అతడి వేపు చూసి, అతడు చెప్పిన 'డిష్' రాసుకుని వెళ్లిపోయింది.

మరో పది నిమిషాల్లో అప్పల్రాజు టేబిల్ మీద అతడు ఆర్డరు చేసిన పదార్థం ఉంచబడింది. అందమైన పింగాణీ ప్లేట్లో దొరగా వేయించినట్టు ఘుమ ఘుమ లాడుతున్న ఆ పదార్థాన్ని చూడగానే అప్పల్రాజు నోట్లో అసంకల్పితంగా లాలాజలం వూరింది. యిన్నాళ్లకు తన కోరిక నెరవేరబోతున్నందుకు ఆనందంతోనూ— ఒకింత గర్వంతోనూ చుట్టూ ఓ మారు కలయజూసి, తినటానికి ఉపక్రమించాడు. వెండి చెమ్చాతో ఆ పదార్థాన్ని నోట్లో పెట్టుకున్నాడో లేదో...... వికారంతో వాంతి వచ్చినంత పనైంది అప్పల్రాజుకి. వెగటు వాసన ... చుట్టూ మరోమారు చూసి మళ్లీ ప్రయత్నించాడు. ఉహూ... లాభం లేక పోయింది. కొన్ని క్షణాల సేపు బేలగా ఆ పదార్థం కేసి చూస్తూ ఉండిపోయాడు అప్పల్రాజు. అయితే ఆ పదార్థం సీమ పంది శరీరంలోని వివిధ భాగాలతోనూ— కేరట్— కేబేజీ ముక్కల్తోనూ— ద్రాక్ష సారాయితోనూ— యింకా మరి కొన్ని ఇతర పదార్థాలతోనూ తయారు చేయబడిందని ఆరు నెలల క్రితం అనకాపల్లినుంచి ఉద్యోగం కోసం విశాఖపట్నం వచ్చిన అప్పల్రాజుకి తెలీదు పాపం!

ఈ క్షణం కోసం, పదిహేను రోజులుగా తను పడ్డ శ్రమ...తపన గుర్తొచ్చాయి అప్పల్రాజుకి. అతడికి తెలియకుండా అతడి కళ్లలో సన్నటి కన్నీటి పొర కదిలింది. తలెత్తి చూసాడు. ఎదురుగా— దూరంగా— తన వేపే గమ్మత్తుగా చూస్తున్న లేడీ స్టీవార్డు కనిపించింది. టేబిలు మీది గ్లాసులోని అయిస్ వాటర్ గట గట తాగేసి, బిల్లు చెల్లించి, బైటకొచ్చేశాడు. పదిహేను రోజులుగా కడుపునిండా తిండి లేక పోవడం మూలాన ఆకలి మంట మొదలైంది అప్పల్రాజుకి. జేబులో మూడే మూడు రూపాయలున్నాయి......

అలవాటు పడిన కాళ్లు మళ్లీ పాత చోటుకే నడిచాయి.

ఆ చోటు... కేవలం రెండున్నర రూపాయలకి దేశవాళీ సాంబారుభోజనంలభించే 'నాయర్ హోటల్.'

భోజనం ముగించి, తృప్తిగా త్రేన్చి, ఓ పావలాతో మిఠాయి కిళ్లీ బిగించి, ఆరు బైట అరుగు మీద పడుకున్న అప్పల్రాజుకి, ఈ సారి— అరుణ్ ఘోష్...... ఆడ స్టీవార్డూ...అయిదు నక్షత్రాల హోటలూ... యివేమీ గుర్తు రాలేదు ...

ఆకాశంలో అనంతంగా పరచుకున్న నక్షత్ర సమూహాలు ఎంతో ఆహ్లాదకరంగా కనిపించాయి.

* * * *

# మెరుపులు-2

డా॥ వేమూరి వేంకట రామనాథం

## "అయిదు నిమిషాలు".

ఇవి కేవలం రెండు పదాలు కావు. ఇదొక సిద్ధాంతం. వ్యాకరణ శాస్త్రంలోని ఏ తరగతికి చెందదు అనుకొంటాను. ప్రశ్నను పొడిగించి బహువ్రీహి లో చేర్చదలుచుకొంటె తప్పు. సభలు, పాటకచ్చేరీలు, నాటక ప్రదర్శనలు, ఏర్పాటు చేసే మన నిర్వాహక మిత్రులకు బాగా అర్థమవుతుంది. "Just Five minutes" అన్న మాటలలోని తాత్పర్యం.

ఈ మధ్య ఒక మిత్రుని ఇంటిలో ఒక రోజు ఉండటం తటస్థించింది. సాయంత్రం 7-30 కు నేను గబాగబా తిరిగి వచ్చాను, అతడు పాపం నా కోసం వేచి ఉంటాడేమో భోజనానికి అని. ఆయన భార్య అన్నది, 'వారు ఇప్పుడే ప్రక్క ఇంటికి వెళ్ళారు, అయిదు నిమిషాలలో వస్తారు, కావాలంటే మీరు భోజనం చేయండి" అన్నది, ఎంతో మర్యాదగా. నేను మర్యాద కోసం "ఫరవా లేదు లెండి, వేచి ఉంటాను" అన్నాను, నేను గౌరవంగా. ఇక చూడండి, నా ఆకలి కడుపు పరిస్థితి: ఎలికలు దూరి గడగడ లాడించినాయంటే నమ్మండి, పది గంటలు దాకా. పాపం ఆవిడ తప్పేమీ లేదు, అయిదు నిమిషాలంటే, అయిదు నిమిషాలే అనుకొన్న నా తెలివి తక్కువతనం గాని. హనుమంతుడి తోక లాంటిది ఈ పదం.

అయిదు నిమిషాల విలువ నా బాల్యంలో ఒక వయసు గల మిత్రుడు స్ఫురింప చేశాడు. "చూడు అయిదు నిమిషాలలో రవీంద్రుని గీతాంజలి లో మూడు పేజీలు పూర్తి చేయవచ్చును." కళ్ళతో చదవడానికి, మనసుతో చదవడానికి తారతమ్య మున్నదని బాగా అవగాహన గాని రోజులవి నాకు, అతనికీ.

దీర్ఘకాలాన్ని ధిక్కరించగల మొండితనం అయిదు నిమిషాలకు ఉన్నది. దశాబ్దాలుగా నిలబెట్టుకొన్న ప్రాతిప్రత్యం, అయిదు నిమిషాలలో మంట కలియవచ్చును. రెండువందల ఏండ్లుగా లండన్‌లోని క్యూ గార్డెన్సులో పెరిగిన "శాస్త్రవృక్షాలు" మొన్న అక్టోబరు 16 వేకువ ఝామున వచ్చిన తుఫాను కారణంగా అయిదు నిమిషాలలో నేలమట్టమయినాయి.

అయిదు నిమిషాలది చిన్న పరిమాణం అని అనుకొంటాం. నిజానికి అయిదు నిమిషాలపాటు గూడా మనం సాధించలేని కార్యాలున్నాయి. ఎంతో చురుకైన ఒక నా ఏడేళ్ళ పిల్లవాడితో ఆషామాషీగా మాట్లాడుతూ అన్నాను, "ఒక్క అయిదు నిమిషాలు ఏమీ చేయకుండా, కదలకుండా కూర్చో" అని. ఒక తేలిక నవ్వు కొంటెగా విసిరి, మూతి బిగించుకొని, చేతులు గట్టిగా దగ్గర చేర్చి కూర్చున్నాడు. రెండు నిమిషాలు అయ్యేటప్పటికే, వాడి కనులలో ఆతురత కనిపించింది. మరొక నిముసంలో, చేతులు కాస్సు కొంచెం సడలించినట్లు ఉంది. ఇంకొక నిముసంలో విసుగ్గా ఊర్పులు మొదలయినాయి. మరో అర నిమిషం ఉంది పందెం ముగింపుకు. గభాలున నవ్వుతూ, "చూడు గడియారం" అన్నాడు, ఒక్క సారి లేచి ఎగురుతూ.

ఇటీవల నైరోబీలో ఒక ఇంగ్లీషు వానితో నేషనల్ పార్కుకు వెళ్ళాను. ఒక చోట "సింహాలు కనిపిస్తాయి, అయిదు నిమిషాలు వేచి ఉండండి" అని పార్కు ఉద్యోగులు హెచ్చరించగా, కారు ఆపి నిలిపాము. ఆయన మూడు సంవత్సరాల కూతురు "డాడీ, అయిదు నిమిషాలంటే ఎంతసేపు" అని అడిగింది. అంత ముద్దు ప్రశ్నకు ఏలా సమాధానమో తెలియక ఆయన "చెప్తానుండు, నీవు గూడా చేతి గడియారం చూస్తూ ఉండు" అన్నాడు. రెండు నిమిషాలు అయిందో లేదో, "ఇంకా ఎంత సేపు" అన్నది. ఇంకొక్క నిముసంలో, "చాల్లే డాడీ, ఈ అయిదు నిమిషాలు అయ్యేటప్పటికి, తెల్లవారుతుంది" అని నిస్పృహ చెందింది. (మిగిలినది ప్రక్క పేజీలో)

# సరదా కాలమ్..

## అనౌన్సర్ల ప్రేమ

ఇద్దరు ఆకాశవాణి అనౌన్సర్లు ప్రేమించుకున్నారు.

"ఇప్పుడే అందిన వార్త! మా నాన్న మరో అమ్మాయితో నా పెళ్ళి నిశ్చయించాడుట" అన్నాడొక రోజు గణపతి ప్రియురాలు కమలతో.

"అయితే నువ్వు మన ప్రేమ కార్యక్రమాలను మర్చిపోయి అందుకు అంగీకరిస్తున్నావా?" అనుమానంగా అడిగింది కమల.

"అనివార్య కారణాల వల్ల యిక నిన్ను వివాహం చేసుకోలేను కమలా!" అన్నాడు గణపతి.

"నా హృదయంలో వచ్చే ఈ వాయుగుండానికి నేను తట్టుకోలేను. వాతావరణంలో ఇంతకంటె చెప్పుకోదగ్గ మార్పేమీ వుండదా గణపతీ." బాధగా అడిగింది కమల.

"క్షమ కమలా. నేటితో మన ప్రేమ కార్యక్రమాలు సమాప్తం" అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయాడు గణపతి.

## మహాత్ముడు

"ఆ వెంకట్రావుగాడు లేడూ! వాడెప్పుడూ తనే మహాత్మా గాంధి నంటాడు. తనకు పూజలు చెయ్యమంటాడు."

"ఎవడో వొకడు తుపాకీతో కాల్చి పారేసిన దాకా వాడంతేనే!"

"అందరూ తీసుకున్నారా?" కండెక్టర్ బస్‌లోని ప్రయాణీకులను అడిగాడు

అందరూ టిక్కెట్లు తీసుకున్నట్లుగా తలలూపేరు. కానీ. అంతలో ఓ పాసింజర్ "నేను తీసుకోలేదు సార్!" అన్నాడు

"ఏమిటి?" అనుమానంగా అడిగాడు కండెక్టర్.

"మిగిలిన చిల్లర."

—పి. ప్రభు, నిడుప్రోలు


LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

From P. 14

ఇదంతా చిన్నపిల్లలపరంగానే తలచకండి. మనలో ఎందరో పెద్దలు, వేంకటేశ్వర సుప్రభాతం పఠిస్తూ ఉంటారు (వినుకొంటూను!). అది అయిదు నిమిషాలు పడుతుంది, ఆ సంస్కృతం నోరు తిరిగిన తరువాత. ఆ అయిదు నిమిషాల సేపు భగవంతుని మీదనే మనస్సు ఎందరు నిల్పగల్గుతున్నారో. టేబిల్ మీద నున్న ఆఫీసు మెమో, స్టౌ మీద మాడిపోతున్న కూర, పడిపోతున్న స్టాక్ ఎక్స్చేంజ్ సంఖ్యలు, వీధిలో పడి అరగంటల సొళ్ళ, ఇక సరి కుయ్.. కుయ్.. మంటూ టెలిఫోను .... ఇలాంటివి అన్ని తగలని నిశ్చలత ఒక్క అయిదు నిముషాలు ఉంటే ఎంత అదృష్టం! నా చదువరులందరు "మాకు ఉన్నాది లెండి" అంటే, నాకే కాదు, ఆ తిరుపతి వెంకన్నకు కూడా ఎంతో ఆనందం! * * *

Prof. Ramanaham S.
Currently teaching Economics at Oxford University.

సరసాంగి రాగము - దేశాది తాళము

పల్లవి ॥ మేను జూచి మోసపోకు మీ మనసా లోన జాడలీలాగు గాదా ॥మేను॥

అనుపల్లవి ॥ హీనమైన మలమూత్ర రక్తముల కిరవంచు మాయామయమైన చాన ॥మేను॥

చరణం ॥ కనులనేటి అంపకోల చేత గుచ్చి చనుల నెడిగిరుల శిరము నుంచి
పనుల జేతురట త్యాగరాజనుతుని బాగ నీవు భజన జేసికొమ్మి స్త్రీల ॥మేను॥

"స్త్రీకి గల శారీరక సౌందర్యం ఉందే, అది చాలా ప్రమాదకరమైంది. లోతుగా ఆలోచించి చూస్తే ఆడదానిలో ఏముంది? అది రక్తమల మూత్రాలకు ఉనికి పట్టు అయిన, జుగుప్సాకరమైన ఒకచోటు. అదీగాక స్త్రీ సౌందర్యం అనేది శాశ్వతం కాదు కాబట్టి అదంతా మాయ.

"కన్నులనే వాడివేడి బాణాలతో గుచ్చుతూ, కొండల్లాంటి వక్షోజాలపై తలను ఆన్చి, దృష్టి అక్కడే స్థిరించుకుంటూ నిన్ను ప్రలోభపెట్టేస్తారు. కాబట్టి జాగ్రత్తగా ఉండు" అంటూ మనస్సును హెచ్చరించు కుంటున్నాడు త్యాగయ్య ఈ కృతిలో.


# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# HAPPY HOUR

AT



# DELHI PALACE

## INDIAN CUISINE

**4-7 PM MON-FRI**

**WE GIVE YOU FREE**

**CHICKEN PAKORA, VEG SAMOSA, VEG PAKORA, BHAJIA, WHEN YOU TRY ANY ALCOHOLIC BEVERAGES...**

SERVING SOUTH INDIAN & NORTH INDIAN CUISINE
**"ONLY INDIAN RESTAURANT WITH A FULL BAR IN QUEENS"**
37-33 74th Street, Jackson Heights, N.Y. 11372

**(718) 507-0666**
**WE CATER PRIVATE PARTIES**

All Major Credit Cards Accepted
OPEN SEVEN DAYS

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు. 300 గెలుపొందిన రచన

# మేక మాంసం

ఎ.లక్ష్మీదేవి

మధ్యాహ్నం మూడు గంటలు. నరసింహశాస్త్రి నిద్ర నుంచి లేచి బైటకొచ్చేడు.

ముందు గదిలో కూతురు లక్ష్మి మనవడు కుమార్‌ను ఆడిస్తోంది. తండ్రిని చూసి ''రండి నాన్నగారూ!'' అంటూ లేచింది.

''ఫర్వాలేదు. వాడ్ని ఆడనీయమ్మా. బంగారు కొండా ఇట్రారా కుమారా!'' అని పిల్చేడు నరసింహశాస్త్రి.

వాడు అమ్మ వళ్ళోంచి పక్కకు రాలేదు. పైగా ''నేను రాను పో'' అన్నాడు.

''తప్పు. అలా అనకూడదు. తాతగారి దగ్గరి కెళ్ళు'' నచ్చచెప్పింది లక్ష్మి.

కుమార్ తాతగారి దగ్గర కెళ్ళలేదు కానీ బైటకు పరుగుతీశాడు ఏదో బండి కనపడడంతో.

''ఎప్పుడొస్తాడటమ్మా అల్లుడుగారు'' కుర్చీలో కూర్చుంటూ అడిగాడు.



''రేపు సాయంత్రానికల్లా వచ్చేస్తారు నాన్నా!'' చెప్పింది లక్ష్మి.

నరసింహశాస్త్రిగారి పెద్ద బిడ్డ లక్ష్మి, అయిదేళ్ళ మనవడు కుమార్. పండుగకు వచ్చేరు. అల్లుడు మోహన్‌రావు రేపు వస్తాడు.

ఇంతలో కుమార్ ''అమ్మా! మేక మాంసం కావాలి!'' అని అర్చుకుంటూ లోపలికివచ్చాడు.

మొదట అంతగా పట్టించుకోలేదు నరసింహశాస్త్రి. వాడు ''అమ్మా! మేక మాంసమే'' అని అరుస్తుంటే పరీక్షగా విన్నాడు. సందేహం లేదు.

వాడు అరిచేది మేక మాంసం కోసమే.

''ఇలా రా కుమార్. నీకు నేనిస్తాగా! ఏం కావాలి?'' అడిగాడు.

''నాకు మేక మాంసం కావాలి తాతయ్యా!'' మూడేళ్ళ కుమార్ గారంగా అడిగాడు.

గుండెలదిరేయి నరసింహశాస్త్రికి. బ్రాహ్మణ పుట్టుక పుట్టి వీడి నోటి వెంట ఇలాటి మాటలు

# స్వపరిచయం



పేరు ఎ. లక్ష్మీదేవి. కథల పోటీ ఫలితాల్లో నా పేరు చూసి ఆశ్చర్యపోయాను. ఎందుకంటే నేను వ్రాసిన కథల్లో మొట్ట మొదటిసారిగా ప్రచురణకు అంగీకరింపబడిన కథ, అదీగాక బహుమతి వచ్చిన కథ ఇదే.

నా గురించి పెద్దగా చెప్పుకునేందుకు ఏమీ లేదు. భర్త ఎ. రామమోహన్‌గారు కార్పొరేషన్ బ్యాంక్‌లో ఆఫీసర్. నలుగురు అబ్బాయిలు. ఇంతకుమునుపు చాలా వ్యాసాలు వివిధ పత్రికలలో వచ్చాయి. కథలు అంతగా వ్రాయలేదు. కథలు వ్రాయమని ప్రోత్సహించింది ముఖ్యంగా శ్రీవారు. నేను వ్రాసిన కథ 'మేకమాంసం' చూసి విమర్శించింది మా పెద్దబ్బాయి రాజ శేఖర్. ఈ కథకు ప్లాట్ చెప్పింది కూడా వాడే.

వస్తున్నాయేమిటి అని మనసులో అనుకుని కూతురి వేపు చూశాడు దీనికేమి సమాధానం చెపుతావు అన్నట్లు.

బిత్తరపోయి చూస్తోంది లక్ష్మి.

"మనం బ్రాహ్మలం రా! మేక మాంసం తినకూడదు. జంతు వధ చేస్తే పాపం వస్తుంది" నచ్చ చెప్పాడు నరసింహశాస్త్రి మనవడికి.

"ఊ. అదేం కుదర్దు. నేను మా ఇంట్లో ఎన్నిసార్లో తిన్నాను. మా నాన్న కూడా తింటాడు. మాకు పాపం రాలేదు. నాకు మేక మాంసం కావాలి. ఊఁ ఊఁ" అని ఏడ్వసాగాడు కుమార్.

ఛెళ్ళున చర్నాకోలతో చరిచినట్లైంది నరసింహ శాస్త్రికి. 'ఏదో పిల్లవాడు అని ముచ్చటపడితే మేక మాంసం అంటాడా! పైగా మేము ఇంట్లో తిన్నాము అని అంటాడా...'

మనవడిని ఒక్కతోపు తోశాడు. వాడు వెళ్ళి అమ్మను పట్టుకుని ఏడుస్తున్నాడు మేక మాంసం అంటూ.

ఈ అలికిడికి, మాటలకు లోపల్నుంచి నరసింహ శాస్త్రిగారి భార్య లక్ష్మీనరసమ్మ, కోడలు హిరణ్మయి బైటికొచ్చేరు.

వాళ్ళను చూసి మరింత ఏడుపు పెంచాడు కుమార్ "మేక మాంసం" అంటూ.

"ఏమిటండీ! పిల్లవాడ్ని అలా తోశారు" కంగారుగా అడిగింది భార్య.

"ఆ త్రాష్ఠుడి కోరిక ఏమిటో విను. నీ ముద్దుల మనవడికి మేక మాంసం కావాలట. తెస్తాను. వండి తినిపించు" హుంకరించేడు నరసింహశాస్త్రి.

"శివ శివ" అంటూ చెవులు మూసుకొంది లక్ష్మీనరసమ్మ.

"మీరుండండి. వాడ్ని కంగారు పెట్టొద్దు. నేను అడుగుతాగా. చెప్పరా కన్నా నీకేం కావాలి." మాలిమిగా కుమార్‌ను చేరదీస్తూ అంది లక్ష్మీనరసమ్మ.

"మేక మాంసం."

"చంపేస్తా త్రాష్ఠుడా మళ్ళీ ఆ కూత కూశావంటే!" కొట్టేందుకు వచ్చేడు నరసింహశాస్త్రి.

మరింత గట్టిగా ఏడవడం ప్రారంభించేడు వాడు.

"ఛ! మీరుండండి. నేను కనుక్కుంటాగా!" అని కుమార్‌ను ప్రశ్నించడం ప్రారంభించింది లక్ష్మీనరసమ్మ.

"చెప్పరా- కుమారా! మేక మాంసం ఎలా వుంటుంది?"

"ఎర్రగా" బదులిచ్చాడు వాడు.

"నువ్వు ఎప్పుడైనా తిన్నావా?"

"ఓ! నాన్న తెచ్చేవాడు. నేను, నాన్న తినే వాళ్ళం. అమ్మ మాత్రం తినేది కాదు."

ఇదంతా ఏమిటో అర్థం కాకుండా చూస్తోంది లక్ష్మి. కొడుకు ఎందుకు మేక మాంసం కావాలంటున్నాడో అర్థం కాలేదు. తను ఎప్పుడూ వాడికి మేక మాంసం గురించి చెప్పలేదు.

అంతే. అంతవరకు వున్న ఆనందం నిముషాల్లో హరించుకుపోయిందక్కడ.

కోడలు హిరణ్మయి అప్పుడే నొసలుతో వెక్కిరిస్తూ, మూతి తిప్పుకొని వెళ్ళిపోయింది.

కుమార్‌ను, లక్ష్మిని అంటరాని వాళ్ళుగా భావించి వాళ్లకు దూరంగా జరిగేరు అంతా.

కుమార్ మాత్రం ఏడుస్తూనే వున్నాడు, "మేక మాంసం" అంటూ.

సరిగ్గా అప్పుడు చేతిలో సూట్‌కేస్‌తో మరొక చేత్తో పెద్ద సైజు కళింగరకాయ (పుచ్చకాయ) పట్టుకొని లోపలికొచ్చేడు మోహన్‌రావు.

తండ్రిని చూసిన వెంటనే ఒక్కసారిగా ఏడుపు ఆపి కాళ్ళకు చుట్టుకున్నాడు కుమార్.

చేతిలోని పళ్ళ బుట్టను వాడి కందించాడు. ఎవరూ "ఎప్పుడొచ్చేరు, ప్రయాణం కులాసాగా జరిగిందా!" అని పల్కరించలేదు. ఏదో జరిగిందని గ్రహించేడు మోహన్రావు.

భార్యను పల్కరించబోయేంతలో "ఇదిగో, నాన్న మేకను తెచ్చాడు. నాన్నా, మనల్ని అందరూ తిట్టున్నారు. మనం మేక మాంసం తినడం తప్పటగా! మనం మన ఊరికి వెళ్ళిపోదాం" అన్నాడు ఒక చేత్తో కళింగర కాయను పట్టుకుని.

అప్పటికి అర్థం అయింది మోహన్రావుకు. తను ఎప్పుడో సరదాగా కలింగరకాయను చూపి మేక మాంసం అని చెపితే వీడు అది పట్టుకుని అల్లరి చేశాడన్నమాట.

అప్పటికి విషయం అర్థమైన నరసింహశాస్త్రి మనవడ్ని పుచ్చకాయతో సహా దగ్గరకు తీసుకున్నాడు ఆప్యాయంగా. "వెధవా! కంగారు పెట్టి చంపేశావు కదరా మేక మాంసం అంటూ... ఇదేనా మేక. చెప్పు నీకెన్ని మేకలు కావాలో! నేను తెచ్చిస్తా" అంటూ.



## కార్-పూల్

* ఇందిర (సఫర్న్)

కాలేజీ కెళ్లే కొడుక్కు
కారొకటి క్లాసు కెళ్లే
మిగిలింది మా ముసలికే
మరో కారు!

కాంగర్సుల్లో
క్రాసు కంట్రీ ప్రాక్టీసంటి
కన్న కూతురు!

కే మార్టులో
క్రెస్ట మాక్సే సేలంటుంది
కట్టుకున్న భార్య!

కరమే చెండ్ తో
కార్ పూల్ తప్పేలాగు
లేదు మరి!!




**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ SPECIAL SALES §§§§§
is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway - Take left at the exit. Then Sharp left - Right at next light.



His Holiness Maharishi Mahesh Yogi

Founder of Transcendental Meditation (1957); the Science of Creative Intelligence (1971); the Maharishi Technology of the Unified Field (1982); Maharishi International University, United States (1971); Maharishi European Research University, Switzerland (1975) and Germany (1982); Maharishi University of Natural Law, England (1982); Maharishi Veda Vigyan Vidya Peeth, India (Vedic University for Asia, 1983); Maharishi Vedic University, Europe and the United States (1985); six Continental Capitals of the Age of Enlightenment (1985); the World Government of the Age of Enlightenment, a non-political, non-religious, global organization with sovereignty in the domain of consciousness, authority in the invincible power of natural law, and activity in purifying world consciousness with the participation of the people of over 120 countries (1976); the World Federation of Ayurveda (1985); Maharishi's World Plan for Perfect Health (1986); Maharishi's Program to Create World Peace (1986); the Maharishi World Center for Ayurveda (1986); and the Maharishi World Center to Bring Economic Self-Sufficiency to Every Nation (1987).

LIVE CONCERT

# Maharishi's Festival of Music for World Peace

Enjoy an evening of Gandharva music performed by some of India's finest musicians. Come with your family and friends and participate in creating harmony in world consciousness.

PANDIT UMASHANKAR MISHRA (SITAR)
SHRI DAYA SHANKAR (SHAHNAI VADAK)
PANDIT MANMOHAN SINGH (TABLA)
VIJAY SANKAR MISRA (TANPURA)

$10 STUDENTS, $15 ADULTS

FOR INFO: 745-2822

DATE: SATURDAY DEC 12, 1987

PLACE: LUCY STONE AUDITORIUM
AVENUE D KILMER CAMPUS (RUTGERS) PISCATAWAY

*For further information, contact your local Capital of the Age of Enlightenment—Transcendental Meditation Center.*





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

Telugu Cultural Center cordially invites you and your friends to a grand celebration of :

# * SANKRANTI *

Date : January 9, 1988. Saturday.

Time : 3.30 PM to 8.30 PM

Place : CONACKMACK MIDDLE SCHOOL
Whitherspoon Rd. Piscataway, N.J.

Programme : 3.30 PM to 4.00 PM Registration & Coffee
4.00 PM to 6.00 PM Cultural Program ---
Songs, Dances, Rock Music and Popular Songs with Orchestra by " SWARA LAHARI ".
6.30 PM to 8.30 PM Full course dinner

Donation : Members - $15. per Family or $6 per person
Non Members - $7. per person.
Children under Age 12 FREE.

DIRECTIONS : N.J. Turnpike Exit 9 or US 1 , take Rte 18 North (becomes River Rd), turn right into Park Ave and then left into Whitherspoon Rd. From I-287 take exit for Rte. 18 South, then turn left into Park Ave and then turn left into Whitherspoon Rd.

R.S.V.P. : January 1, 1988. Please call
Mrs. Manu Das Tadepalli 201 463 8832
Mrs. Visala Chiruvolu 201 287 3163

# తెలుగు సాంస్కృతిక కేంద్రం

## " సంక్రాంతి వేడుకలు "

తేదీ: జనవరి 9, 1988, శనివారం.

సమయం: 3.30 PM - 8.30 PM

స్థలం: కనాక్‌మాక్ మిడిల్ స్కూల్
పిస్కాటవే, న్యూ జెర్సీ.

కార్యక్రమం: నృత్యాలు, పాశ్చాత్య సంగీతం, పాటలు, "స్వరలహరి" చే లలిత సంగీత విభావరి. మరియు "భజంత్రీలు" హాస్య నాటిక

విరాళం: రూ. 15/- సభ్యులు (Per Family)
రూ 6/- సభ్యులు (Per Person)
రూ 7/- సభ్యేతరులు (Per Person)

NEWLY OPENED

CHAND PALACE

CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

# ఉషశ్రీ చెప్పిన సుందరకాండము*

(గత సంచిక తరువాయి)

## రామ ముద్రిక

జానకీదేవి తనను విశ్వసించిందనే సంతోషంతో: జనకరాజ నందనా! ఇదిగో రామ ముద్రిక. నీకు నమ్మకం కలగడానికి ఆయన యిచ్చి పంపాడు.

వానరోఽహం మహాభాగే
దూతో రామస్య ధీమతః।
రామ నామాంకితం చేదం
పశ్య దేవ్యంగుళీయకం॥

రామ ముద్రికను స్వీకరించిన జానకీదేవికి తన భర్తనే చూస్తున్నంత సంతోషం కలిగింది. రాహువు నోటినుండి బయటపడ్డ చంద్రుని వలె ఆమె వదనం వికసించింది.

ఓ వానరోత్తమా! ఇంతటి సాహస పరాక్రమాలు కలవాడవు కనకనే నూరు యోజనాల సముద్రాన్ని గోష్పాదంగా భావించి అవలీలగా దాటగలిగావు. నిర్భయంగా రావణుని లక్ష్యపెట్టకుండా లంకానగరం అంతా అన్వేషించగలిగావు. నా యోగం బాగుంది. రామ లక్ష్మణులు కుశలంగా ఉన్నారు. చాలు. నా రామ చంద్రుడు సాగరమేఖలావలయితమయిన భూమండలాన్ని తన బాణాగ్నితో భస్మం చేయగలడు. ఎందుకు ఉదాసీనంగా ఉన్నాడో తెలీదు. సత్యధర్మశీలి అయిన రాముడు విశితమయిన పరీక్ష జరపకుండా ఎవరినీ నా దగ్గరకు దూతగా పంపడు. ఆయన శక్తి నాకు తెలుసు.

దేవగణాలను కూడా నిగ్రహించగలిగిన రాముడు ఇంతకాలం ఊరుకున్నాడంటే నా పాపఫలమే కారణం కావాలి. ఆయన బాధతో చింతామగ్నుడయి ఏ పనీ చేయకుండా కూర్చోవడం లేదు కదా! రాకుమారునికి అవశ్యమయిన సామ దాన భేద దండోపాయములను సక్రమంగా నిర్వర్తిస్తున్నాడా? యోగ్యులూ, శ్రేయోభిలాషులూ అయిన స్నేహితులు దొరుకుతున్నారా! దేవతానుగ్రహానికి కృషి చేస్తున్నాడా! పురుషకారాన్ని విడిచిపెట్టకుండా అదృష్టాన్ని ఆశిస్తున్నాడా! ఇంత కాలం దూరంగా వుండడంవల్ల నా మీద ప్రేమ తగ్గలేదు కదా! అయోధ్యలో మా అత్తగారూ, సుమిత్రాదేవీ, భరతుడూ కుశలంగా వున్నట్టు వార్త లొస్తున్నాయా? సోదర వాత్సల్యంతో భరతుడు చతురంగ బలాలతో నన్ను రక్షించడానికి రామునికి సాయపడతాడా? మీ ప్రభువు సుగ్రీవుడు వానర భల్లూక సేనలతో రావణ సంహారానికి వస్తాడా? మా లక్ష్మణుడు సిద్ధంగా వున్నాడా?

ధర్మనిష్ఠతో రాజభోగాలు తృణప్రాయంగా భావించి అడవికి వచ్చిన రామభద్రుడు భార్యా విరహం కారణంగా వేసవిలో నీరు ఎండిపోయిన చెరువులో తామర పూవులా బాధతో కృశించడం లేదు కదా! హనుమా! ఆయనకు నామీద వున్న అనురాగం కన్న తలిదండ్రుల మీద కూడా లేదు. ఆయన కుశలవార్త వినడానికి నేను జీవించి వున్నాను.

హనుమ: అమ్మా! ఈనాటివరకూ నీ జాడ తెలియక ఆయన ఏమీ చెయ్యలేకపోయారు. తిరిగి వెళ్ళి నేను నీ వార్త చెపుతాను. మరుక్షణంలో వానర, భల్లూక సేనలను వెంటబెట్టుకుని మా ప్రభువు రామ లక్ష్మణులతో బయలుదేరతాడు. రామ భద్రుడు సముద్రాన్ని స్తంభింపజేస్తాడు. ఎదురు వచ్చిన వారిని నాశనం చేస్తాడు. ఈ లంకా నగరాన్ని రాక్షస సమేతంగా భస్మం చేస్తాడు.

నీ వియోగంతో ఆయన పంజాదెబ్బ తిన్న ఏనుగులా బాధపడుతున్నాడు. ఇప్పుడింక ఆ బాధ ఉండదు. పూర్ణిమా చంద్రవదను డయిన రాముడు నీకు దర్శనమిస్తాడు. అమరావతిలో దేవేంద్రునివలె ప్రస్రవణగిరి మీద వున్న రామచంద్రుని నువ్వు త్వరలోనే చూడగలవు.

అమ్మా! నీ వియోగ బాధలో ఆయన శరీరం మీద వ్రాలి హింసిస్తున్న మశక, మక్షికాల స్పర్శ కూడా ఆయనకు తెలియటం లేదు. నిరంతరం నిన్నే స్మరిస్తున్నాడు. సువాసన లీనే పూవులు, మధురములయిన ఫలాలు, అంతే కాదు, అందమయిన వస్తువు ఏది కనిపించినా హా సీతా! హా ప్రియా! అని విలపిస్తాడు. ఇంతెందుకు! నీ విరహ వ్యధలో ఆయన మధువునూ, మాంసాన్నీ విసర్జించారు.

న మాంసం రాఘవో భుంక్తే
న చాపి మధు సేవతే॥

నైవ దంశాన్ న మశకాన్
న కీటాన్ న సరీసృపాన్
రాఘవోఽపనయే ద్గాత్రా
త్త్వద్గతే నాంతరాత్మనా॥

ఆయనకు సాధారణంగా నిద్ర పట్టనే పట్టదు. కునుకు పట్టినా ఉలిక్కిపడి లేచి జానకీ! జానకీ! అని విలపిస్తాడు.

సీత: మారుతీ! శోకసాగరమగ్నుడై నిరంతరం నన్నే స్మరిస్తూ మనేమీ ఆలోచించకుండా ఉన్నాడు రాముడు అని చెపుతూంటే నా మనస్సు చాలా బాధపడుతున్నది. విషపుచుక్క పడిన అమృత కలశంలా వుంది. ఆకస్మాత్తుగా సంపదలు ప్రాప్తించినా, దారుణ క్లేశాలు వాకిట ముందున్నా ఇవేవీ పట్టించుకోకుండా యమధర్మరాజు కాలపాశాన్ని మన మెడకు తగిలించి ఉంచుతాడు. విధినీ, కాలాన్నీ అతిక్రమించడం ఎవరికీ సాధ్యం కాదు. మహాసముద్రంలో తిరగబడిన నావ నుండి తరంగాలలో ఈదుకుంటూ అలసినవాని దశలో ఉన్న రాముడు ఒడ్డు చేరగలడా? ఈ రావణ రాక్షసుని సంహరించి నాకు విముక్తి కలిగిస్తాడా! ఇదంతా జరగడానికి రెండు మాసాల వ్యవధి ఉంది. గడువు దాటిందో ఈ దుర్మార్గుడు నన్ను సంహరించి తీరుతాడు.

ఇంత లంకలో ఒక్కడే ధర్మాత్ముడున్నాడు. ఆయన రావణ సోదరుడయిన విభీషణుడు. తన అన్నగారికి నన్ను విడిచి పెట్టమని హితబోధ చేస్తూనే ఉన్నాడట. వాని మాటలు ఈ దుర్మార్గుని చెవి కెక్కడం లేదు. మృత్యువు నెత్తి కెక్కి కూర్చున్నవాడికి హిత వచనాలు వినిపించవు, అని విభీషణుని కూతురు 'అనల' చెప్పింది నాకు. ఆ పిల్లను ఆమె తల్లి స్వయంగా పంపించింది.

రావణుని అనుచరులలో మరొక ధీమంతుడూ, విద్వాంసుడూ, ధర్మగుణ సంపన్నుడూ అయిన 'అవింద్యుడు' అనే వృద్ధువొక డున్నాడట. ఆయన రోజూ చెపుతూనే ఉన్నాడట. రామచంద్రునివల్ల రాక్షస వంశనాశనం జరిగితీరుతుందనీ. అదీ వీడి చెవి

(21వ పేజీ చూడండి)

రాజాలక్ష్మి ఫౌండేషన్ ప్రచురణ.
మద్రాసు.

Professional Quality Transfer of VIDEO TAPE through
Ditto tape t
DIGITAL SYSTEM
(From PAL (for India/Pakistan) to NTSC
(for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE
DELIVERY DOOR-TO-DOOR
ANYWHERE IN THE U.S./CANADA
AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




Ask for Sam
R.K. VIDEO DUB INC.
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443

VRD SYSTEMS
CONSULTANTS
SPECIALIZES
IN
IMS
CICS
IDMS
13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

(20వ పేజీనుండి)

కెక్కడం లేదు.

మారుతీ! నా కొక ఆశ వున్నది. నా అంతరాత్మ పరిశుద్ధంగా వుంది. దానివల్ల శుభం జరిగి తీరుతుంది. దానికితోడు నా భర్త సర్వ సద్గుణ సంపన్నుడు. పౌరుష పరాక్రమశాలి. ఆయన పరాక్రమం ఎంతటి దంటే జనస్థానంలో ఖరదూషణాదులు, పదునాలుగు వేలమంది క్రూర రాక్షసులు దండెత్తి వచ్చినా నిశ్చలంగా నిలబడి తానొక్కడే నేల కూల్చినవాడు. ఎన్ని దుఃఖాలు మీదపడ్డా ఆయనను కదలించ లేవు. బాణాలనే కిరణాలతో రాముడనే సూర్యుడు రాక్షసులనే నదీ జలాలను యింకింప చేయగలడు. దేవేంద్రుని ధైర్యశక్తి శచీదేవికంటె ఎరిగినవారు లేరు. అలానే రాముని పరాక్రమం నాకు తప్ప మరెవ్వరికీ తెలీదు.

హనుమ: అమ్మా! నేను తిరిగి వెళ్ళడం తడవు రామభద్రుడు వానర, భల్లూక సేనాసమూహంతో వచ్చి ఈ రాక్షసులను యమసదనం చేర్చి తీరతాడు. అంతవరకూ ఆగ నవసరంలేదు. నాకు తల్లివంటి దానివి. నా వీపు మీద కూర్చోబెట్టుకుని ఈ క్షణంలోనే నిన్ను రాముని ముందు దింపుతాను. రావణ సమేతం ఈ లంకను పెళ్ళగించగల శక్తి గలవాడను. హోమద్రవ్యాలను అగ్నిహోత్రుడు దేవేంద్రునికి అందించినట్లు పరమపవిత్రురాల వయిన నిన్ను రామచంద్రునికి అప్పగిస్తాను.

చంద్రునితో కూడిన రోహిణీ నక్షత్రం వలె రామభద్రుని ప్రక్కన నీవు అలరారుతావు.

ఈ సముద్రాన్ని దాటి ఎంత సునాయాసంగా ఇక్కడకు వచ్చానో అంత సుఖంగానూ నిన్ను తీసుకు వెళ్ళగలను. ఈ లంకలోని యోధు లెవడూ నన్నడ్డుకో లేరు.

ఆ మాటలు విన్న జానకి సంతోష పులకితగాత్రయై హనుమా! అంత దూరం నన్నెలా మోసుకు వెళ్ళగలవయ్యా! బహుశః ఈ ఆవేశం కపి ప్రకృతికి చిహ్నమేమో! నిన్ను చూస్తే పేలెదు లేవు. నన్ను భర్త దగ్గరకు చేరుస్తానంటున్నావు!

అనగానే హనుమంతుడు తన శరీరాన్ని మేరు పర్వతంలా పెంచాడు. మండుతూన్న అగ్నిహోత్రంలా వుందాయన శరీరకాంతి. చేతిగోళ్ళు వజ్రాయుధాల్లా వున్నాయి.

తల్లీ! ఈ లంకానగరాన్ని ఇందులోవున్న వన, పర్వత, సౌధ, ప్రాకార సమేతం నా వీపుమీద పెట్టు సవి ఎక్కడికయినా అవలీలగా పోగలను. నా శక్తి సామర్థ్యాలను శంకించకు.

సీతాదేవి కన్నులు విశాలంచేసి చిరునవ్వు నవ్వుతూ

మారుతీ! నీ బలమూ, సామర్థ్యమూ నాకు తెలుసునయ్యా! అగ్నిహోత్రునివంటి తేజస్సుతో, వాయువేగంతో నువ్వు ఎక్కడికయినా వెళ్ళగలవని ఎరుగుదును. ఈ విశాల సముద్రాన్ని దాటగలవాడు నువ్వు తప్ప మరెవ్వరున్నారు. నేను రానన్నదానికి ఒక కారణం వుంది. గగనమార్గాన వాయువేగంతో నువ్వు వెడుతూంటే భయపడి నేను సముద్రంలో పడిపోవచ్చు. అప్పు డీ సముద్రంలోని మొసళ్ళు, తిమింగలాలు నన్ను తినివేయవచ్చు. లేదా! ఈ విషయం రావణుడు గ్రహించి తన రాక్షస యోధులను శూలముద్గరాది ఆయుధాలతో పంపవచ్చు. నిరాయుధుడవై నువ్వు వారితో యుద్ధం చెయ్యాలి. ఆ యుద్ధంలో నిన్ను వారు జయించి నన్ను మళ్ళీ ఆ క్రూరుని ముందు నిలబెట్టవచ్చు. లేదా క్రోధంతో వారు నన్ను చంపవచ్చు.

కాదయ్యా! నువ్వు చెప్పినట్టు ఈ రాక్షసులందరినీ నువ్వే సంహరించవచ్చు. అప్పుడు రాముని కీర్తి ఏమవుతుంది! అందుచేత ఈ ఆలోచన విడిచిపెట్టు. ఇంతకంటె ముఖ్యమయిన కారణం ఒకటుంది. పాతివ్రత్య దీక్షలో వున్న నేను మరెవరి శరీరాన్నీ స్పృశింపను. అయితే రావణుడు అపహరించాడు కదా అని అడగవచ్చు. అప్పుడు నా భర్త నా దగ్గర లేడు.. నేను వివశత్వంలో ఉండగా రావణుడు నన్ను బలవంతంగా అపహరించుకొచ్చాడు. వీడి దుర్మార్గానికి ప్రతీకారంగా బంధుమిత్ర సమేతంగా ఇక్కడే వీడిని సంహరించి రాముడు నన్ను తీసుకువెళ్ళాలి. అది ఆయనకు మర్యాద.

ఆయన ధనుస్సు సంధిస్తే ప్రాణాలతో బయట పడగల వా రుండరు. ఆ అగ్నిహోత్రానికి మా లక్ష్మణుడు వాయుదేవునివలె సహకరిస్తాడు.. రామలక్ష్మణులు మీ వానర భల్లూక సేనలతో ఇక్కడకు వచ్చి వారి ప్రతాపాన్ని ప్రదర్శించాలి.

భర్తృ భక్తిం పురస్కృత్య
రామా దన్యస్య వానర
న స్పృశామి శరీరంతు
పుంసో వానర పుంగవ॥

హనుమ: తల్లీ! నీ మాట నీ నారీ స్వభావాన్నీ, పాతివ్రత్యాన్నీ తెలుపుతోంది. నా వీపు మీద కూర్చుని, నేను వాయువేగంతో సముద్రాన్ని దాటుతూ ఉంటే నీకు భయం కలగడం సహజం స్త్రీవి కనక.

పరపురుష స్పర్శ సహించనని అన్నావే ఆ మాట నువ్వు మాత్రమే అనగలవు - రామచంద్రుని ధర్మపత్నివి కనక.

సాధ్యమైనంత త్వరగా నిన్ను తీసుకువెళ్ళి రామచంద్రునికి వియోగ దుఃఖాన్ని తగ్గించాలనే దృష్టితో నే నీ మాట మాట్లాడాను. అంతే కాదు. నూరు యోజనాల సముద్రాన్ని దాటి ఈ లంకలో కాలు పెట్టడం ఎంత కష్టమో తెలిసినవాడిని కనక, రామచంద్రుని యందు నాకున్న గౌరవం అపారమైనది కనక ఈ ఊహ నాకు కలిగింది. ఆ విషయం అలా ఉండనీ.

నువ్వెలాగూ రానంటున్నావు కనుక ఆనవాలుగా ఆయన కేదయినా యిస్తే నేను బయలుదేరతాను.

## కాకాసురుడు

జానకి: హనుమా! చిత్రకూట పర్వతంమీద ఉన్న రోజులలో జరిగిన కథ చెప్తాను. మా ఆశ్రమ పరిసరాలలో ఎందరో మహామునులు తపస్సు చేసుకుంటూ ఉండేవారు. చిత్రకూటానికి తూర్పు దిశనూ, ఉత్తరంగానూ తియ్యని నీరు నిండిన సెలయేరులూ, ఫలభరిత వృక్షాలూ ఉండేవి. కను చూపు మేరలో మందాకినీ నది. ఆ యేటి ఒడ్డున సువాసన లీనే పూలు నిండిన లతలు, తరువులు. ఒకనాడు ఆ వనంలో తిరిగి నది ఒడ్డున ఇసుక తిన్నె మీద విశ్రాంతి తీసుకుంటున్నాం. ఆ నదీ తరంగ శీకరాలు గాలి అలలలో కదలివచ్చి చల్లచల్లగా మా శరీరాలకు సోకుతున్నాయి.

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

ఆ సమయంలో ఒక కాకి నన్ను పొడవడానికి వచ్చింది. గులకరాయి విసిరి దాన్ని తరిమాను. అది పోవడం లేదు. మళ్ళీ మళ్ళీ వస్తోంది. నా మొలనూలు పట్టి లాగింది. అది చూసి ఆయన చిరునవ్వు నవ్వారు. నాకు కోపం వచ్చి దూరంగా వెళ్ళాను. ఆ కాకి మళ్ళీ వచ్చి నన్ను హింసిస్తోంది. దాని బాధ పడలేక వెళ్ళి ఆయన ఒడిలో తలపెట్టి పడుకున్నాను. అలసి ఉన్నానేమో నిద్రపట్టింది. ఆయనా నిద్రపోయారు. ఈ కాకి మళ్ళీవచ్చి పొడిచింది. నా శరీరంనుంచి రక్తపు చొట్లు ఆయన మీద పడ్డాయి. ఆయన ఉలిక్కిపడి లేచారు. లేస్తూనే - నిన్ను హింసించడానికి సాహసించిన మూర్ఖు డెవడు? అయిదు పడగల పాముతో చెలగాట మాడడానికి సాహసించిన వా డెవడు! అంటూండగా ఎదురుగా కాకి కనిపించింది. ఆ కాకి దేవేంద్రుని సంతానమట.

ఆయన ఆగ్రహంతో ఒక దర్భపుల్లతీసి అభిమంత్రించి విడిచారు. అది బ్రహ్మాస్త్రమై ప్రళయాగ్ని జ్వాలలతో కాకిని తరమడం మొదలుపెట్టింది. ఆ కాకి ముల్లోకాలూ తిరిగింది. దానికి అభయ మిచ్చిన వారు లేకపోయారు. తిరిగి వచ్చి రాముని పాదాలమీద పడింది. శరణాగతులను రక్షించడమే ఆయన నియమం. అందుచేత దానికి అభయ మిచ్చి—

ఓ వాయసమా! బ్రహ్మాస్త్రం వ్యర్థం కాకూడదు. దీని కొక లక్ష్యం చూపించు, అనగా అది గజ గజ వణుకుతూ తన కుడికన్ను ఆ బ్రహ్మాస్త్రానికి అర్పించింది. అలా దానికి చావుతప్పి కన్ను లొట్టపోయింది.

హనుమా! అలా కాకి మీద బ్రహ్మాస్త్రం విడిచిన ఆయన ఈ రావణుని విషయమై ఎందుకు ఉదాసీనంగా ఉన్నారు? అస్త్ర శస్త్ర విదుడైన భర్త ఉండి కూడా నే నిక్కడ దిక్కులేని దానిలా పడి ఉన్నాను. బల పరాక్రమ సంపన్నుడూ, ఉత్సాహవంతుడూ, శత్రు సంహార సమర్థుడూ, దేవేంద్ర సముడూ, సముద్ర సదృశ గంభీరుడూ అయిన ఆయన ఉపేక్షకు కారణ మేమిటో తెలియడం లేదు. ఆయనతో సమానుడయిన మా లక్ష్మణు డయినా ఎందుకు సాహసించడం లేదు?

ఒకటయి ఉంటుంది. నా పాపఫలం ఇంకా పరిసమాప్తం కాలేదేమో! అంతకు మించి కారణం ఏమీ లేదు.

హనుమ: అమ్మా! రామభద్రుడు వియోగ సాగరంలో మునిగి ఏ పనీ చేయలేక పోతున్నాడు. అన్నగారి దుఃఖాన్ని చూసి లక్ష్మణస్వామి కూడా అదే దశలో పడుతున్నాడు. ఇప్పటివరకూ నీ జాడ తెలియదు కదా! నేను తిరిగి వెళ్ళి విషయాలన్నీ వివరిస్తాను. ఆయన బయలుదేరి వచ్చి నీకు సంతోషాన్ని కలిగిస్తాడు. ఆయన కేదయినా సందేశం యివ్వదలుచుకుంటే చెప్పు.

జానకి: హనుమా! కౌసల్యాదేవి గర్భాన ప్రభవించిన రామభద్రునికి నేను శిరసువంచి నమస్కరిస్తూ ఆయన కుశలాన్ని కోరుతున్నానని చెప్పు. తల్లిదండ్రులను దైవసములుగా భావించి ఆరాధించే మా లక్ష్మణుడు రాజభోగాలన్నీ విడిచి ఈ శిలా కంటక భరితమయిన అరణ్యాలలో తిరగడానికి తనంత తానుగా వచ్చాడు. అంతటి త్యాగమూర్తిని బిడ్డగా పొందిన సుమిత్రాదేవి ధన్యురాలు. కన్నుమీద రెప్ప వాల్చకుండా ఈ వనవాస సమయంలో మమ్మల్ని రక్షించాడు. నన్ను తన కన్నతల్లిగా పూజించాడు. తన అన్నగారిని తండ్రికంటె ఎక్కువగా గౌరవించి సేవించాడు.

ఆనాడు రావణుడు అపహరించిన వేళ ఆశ్రమంలో మా లక్ష్మణస్వామి ఉండి ఉన్నట్లయితే ఈ విపత్తు సంభవించేది కాదు. మా వారికి తన తమ్ముని మీద ఉన్నంత ప్రేమ లోకంలో ఎవరి మీదా లేదు.

తమ్ముడు కూడా ఉండడంవల్లనే తండ్రిలేని లోటును కూడా ఆయన విస్మరించాడు. అంతటి మా లక్ష్మణుడు కుశలంగా వుండాలని ఎప్పుడూ కోరతాను. నే నింక నెలరోజులకంటె జీవించను. ఈ నె- [illegible] కుండానే లంకకు వచ్చి రావణ సంహారం చెయ్యాలి. ఇదిగో ఈ చూడామణి ఆయనక లుగా యియ్యి అంటూ చీర కొంగు ముడివిప్పి చూడామణి ఆయనకు అందిస్తూ:

హనుమా! దీనిని చూడగానే ఆయనకు ముగ్గురు గుర్తు కొస్తారు. వారి కన్నతల్లి కౌసల్యాదేవి, మామగారు దశరథుడూ, నేనూ అని మౌనం వహించింది.

చూడామణి అందుకుని దానిని ఉంగరంవేలికి తొడుగుదామనుకున్నాడు. కాని కుదరలేదు. చేతుల లోనే ఉంచుకుని సీతాదేవికి ప్రదక్షిణ నమస్కారం చేసి:

అమ్మా సెలవు తీసుకుంటాను, అన్నాడు.

జానకీదేవి కన్నీరు విడుస్తూ—నాయనా! నువ్వు వెడుతూనే రామ, లక్ష్మణ, సుగ్రీవుల క్షేమాన్నీ, మీ వానర వృద్ధవీరుల అందరి కుశలమూ అడిగానని చెప్పు. ఆయనకు ఉత్సాహం కలిగిస్తూ నాకు ఈ రాక్షసుని దారినుండి విమోచనం కలిగించే ప్రయత్నం చెయ్యి. నా జాడ తెలియగానే ఆయన కార్యరంగంలో ప్రవేశిస్తాడని నాకు నమ్మకం ఉంది.

హనుమ: రామభద్రుడు వానర, భల్లూక సేనలతో హుటాహుటి సముద్రం దాటి లంకలో అడుగు పెట్టి నారి సారించి బాణవర్షం కురిపించి రాక్షస సంహారం సాగిస్తాడు. ఆయన కోదండం చేపడితే ఇంద్రుడు, యముడు, సూర్యుడు ఎవరూ ఎదురుగా నిలబడలేరు. నీ కోసం ఆయన ఏమయినా చేయగలడు, నాకు తెలుసు.

జానకి: నాయనా! ఈ ఒక్క రోజు ఇక్కడెక్కడయినా ఎవరి కంటా పడకుండా విశ్రాంతి తీసుకుని రేపు బయలుదేరవచ్చు కదా! కొంతసేపు నువ్వు ఎదురుగా వుంటే నాకు మరికొంత ఓదార్పు లభిస్తుంది. మీ ప్రభువుతో మీరందరూ వచ్చే వరకూ నా ప్రాణాలు ఉంటాయో ఉండవో తెలీదు. వానర, భల్లూక సేనలు సముద్రాన్ని దాటడం సాధ్యమంటావా? నా దృష్టిలో సాగర లంఘన సామర్థ్యం ముగ్గురికే వుంది.
నీ తండ్రి వాయుదేవుడు.
పక్షిరాజు గరుత్మంతుడు.
నువ్వు.

మీరు ముగ్గురూ తప్ప మరెవ్వరూ ఈ పని చేయలేరు. ఏమయినా రామభద్రుడు స్వయంగా వచ్చి తన పరాక్రమంతో రావణుని జయించి నన్ను తీసుకువెడితే వారి కీర్తి ముల్లోకాలలో వ్యాపిస్తుంది. ఇది సాధ్యమే నంటావా?

హనుమ: విదేహ రాజనందనా! నీ కా భయం అవసరం లేదు. వానరేశ్వరుడయిన సుగ్రీవుడు ఒక నిశ్చయానికి వచ్చాడూ అంటే వానర, భల్లూకసేనలు దానిని నిర్వర్తించి తీరవలసిందే. దానికి తిరుగు లేదు. మా యోధులు భూమ్యాకాశాలలో యధేచ్ఛగా విహరించగలరు. నదీ, నద, పర్వత, కానన, సాగర పరివృతమయిన ఈ భూగోళంలో వారికి తెలియనిది లేదు, చూడనిది లేదు. మా వారిలో అందరూ నన్ను మించినవారే. కొందరు నాతో సమానులు. అంతే తప్ప నాకంటె తక్కువ సాహస, పరాక్రమాలు కలిగినవారు లేరు.

దూత కృత్యానికి మహామహులను పంపరు. నా వంటి సామాన్యులనే నియోగిస్తారు. నీ కిప్పుడర్థమయి వుంటుంది. మా యోధులు ఎంతటివారో!

(ఇంకా ఉంది)

Livingston Pediatrics
(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSWICK
NJ 08901
(201) 246-7171

3542 STATE HWY. 27
KENDAL PARK
NJ 08824
(201) 297-1707

WEEKEND AND EVENING HOURS AVAILABLE

GRAND OPENING ON MAY 16, 1987
*************************************
§§§ P R I Y A   F A B R I C S §§§
*************************************
( I.E.M. INC. )

56 BROADWAY, PASSAIC, NJ 07055

TELEPHONE: (201) 779-0772

## SAREES, DRESS MATERIAL & CORALS ###

#### costume tailoring ####
( Ladies Dresses, Salwar Kameej ,
& Saree Blouses etc. )

FOR YOUR FABRIC & BEST COSTUME
TAILORING NEEDS V I S I T  P R I Y A

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి ఉగాది మినీ కథల పోటీలో రు. 300 గెలుపొందిన రచన

# వుజ్జోగం

## సంఘమిత్ర



"వీడేనా అప్పలాజు" దొరగారు స్టూలు మీదున్న కుడికాలు తీసి, ఆ స్థానే ఎడమ కాలు పెడుతూ సూరమ్మను అడిగారు.

సూరమ్మ అవునన్నట్లు తలవూపింది. రామయ్య స్టూలు మీదున్న దొరగారి ఎడమ కాలిని అందుకుని, నూనె పట్టించి 'మాసాజ్' చేస్తున్నాడు.

సూరమ్మ పక్కనే ఒదిగి నిల్చున్న అప్పలాజు రామయ్య చేతికి పట్టు దొరక్కుండా తప్పించు కుంటున్న దొరగారి ఎడమ కాలి పిక్కల్ని చూస్తూ నిల్చున్నాడు.

"ఏం చదివాడు?" దొరగారు అప్పలాజుని చూస్తూ సూరమ్మను ప్రశ్నించారు.

"సదువబ్బనేదు దొరా! ఏడు సదివి మానీ సేడు. యీడయ్య పోయిన కాడ్నించి శానా యిబ్బందిగుంది. పెబువులు దయసూపాల" —

"నీకు తెల్దేటే సూరమ్మా, అయ్య వుజ్జోగం యిడికిప్పించనానికి దొరగోరు శానా కట్టబడ్డారు" రామయ్య మధ్యలో అందుకున్నాడు.

సూరమ్మ దొరగార్ని కృతజ్ఞతాపూర్వకంగా చూస్తూ నిల్చుంది.

దొరగారు 'నెపమెన్నక ఉపకారము చేయు నేర్పరిలా' చిన్నగా నవ్వారు.

"సర్లే! రేపట్నుండి పన్లో జేరు. ఇంట్లో అమ్మ గారికి సాయంగా వుండాలి. ఏ పని చెప్తే ఆ పని చేస్తుండాలి" — అప్పలాజుని చూస్తూ దొరగారన్నారు.

సూరమ్మ సంబరపడిపోయింది. అప్పలరాజు కూడా సంతోషించాడు. "గవున్నమెంటుజ్జోగ వంటే నెలకి బోల్డు జీతం, చలవులు వుంటై. జబ్బు సేత్తే మందూ, మాకూ కరుసు లాలే యిచ్చుకుంట్రు" అప్పలాజుకు మేస్త్రీ గురవయ్య చెప్పింది జ్ఞాపకం వచ్చింది.

సూరమ్మ దొరగారి వద్ద శలవు తీసుకుంది. అప్పలాజు వెళ్తూ, దొరగారికి చేతులు జోడించి దండం పెట్టాడు.

"యిదిగో రారే, అప్పనాజూ" రామయ్య కేక వేశాడు.

"ఆర్డు కాగితం వొగ్గీసేవు. యిది నీ కాడే వుంచుకోవాల. శానా బద్రం సుమీ" — రామయ్య అప్పలాజు చేతికి ఓ కవరందించాడు.

సూరమ్మ అప్పలాజు చేతుల్లోంచి ఆ కవరు తీసుకుని, జాగ్రత్తగా మడిచి, కొంగులో కట్టి బొడ్లో దోపుకుంది.

* * *

అప్పలాజు ఉద్యోగంలో చేరి మూడ్రోజులైంది. రామయ్యది పక్క వీధే. ఉదయాన్నే వచ్చి కేక వేస్తాడు. అప్పలాజు తయారుగా వుండాలి. ఇద్దరూ కలిసి ముందు ఆఫీసుకు పోవాలి. అక్కడ మస్తరు చెప్పాలి. తరువాత రామయ్యతోపాటు దొరగారింటికి రావాలి. అప్పలాజు దొరగారు చెప్పినట్లు అమ్మగారికి సహాయంగా వుంటున్నాడు. దొరగారి పిల్లలకు స్నానం చేయించడం, బట్టలు తొడగడం, స్కూలు వరకు దిగబెట్టడం, కూరగాయలు తీసుకు రావడం, వగైరా పనులు చేయవలసి వుంటుంది. అంతవరకూ అప్పలాజుకు బాగానే వుంది. చంటి పిల్ల — దొరగారి ఆఖరి అమ్మాయి ఏడిస్తే ఎత్తుకుని తిప్పడం, అది అశుభ్రం చేసిన బట్టల్ని ఉతకడం వంటి పనుల్ని మాత్రం ఎలా చేయాలో అర్థం కావడంలేదు. అప్పలాజు రామయ్యను అదే ప్రశ్నించాడు.

"సర్సరి, సంటిపిల్ల దొడ్డి గుడ్డ లుతకలేనంటున్నావా? మీ అయ్య సేసీవోడు. నేను కూడా సేసీవోడ్నే, తప్పేం నేదు" రామయ్య సమాధాన మిచ్చాడు.

అవును. అప్పలాజు గమనిస్తున్నాడు. రామయ్యే కాదు, ఆ ఇంట్లో వున్న మరో యిద్దరు కూడా మస్తరు చెప్పి, దొరగారింటికి వచ్చేస్తారు. ఆ పనీ, ఈ పనీ తేడా లేకుండా దొరగారు, అమ్మగారు ఏ పని చెబితే అది సిగ్గూ, అసహ్యం లేకుండా చేస్తున్నారు. మరేమో మొన్న మేస్త్రీ గురవయ్య "గవర్నమెంటుజ్జోగులు ఆఫీసులంటా, కంపెనీ లంటా వుంట రు.యిలాటి లేకి పన్లు సెయ్యరు" అని



## రచయిత స్వపరిచయం

ఆంగ్ల సాహిత్యంలో ఆంధ్ర యూనివర్సిటీ వారిచ్చిన ఎమ్మే డిగ్రీ, విశాఖ పోర్టు ట్రస్టు స్టోర్సు డిపార్టుమెంట్లో ఉద్యోగం- వ్రాయాలనే వుద్దేశం చాలాకాలంగా వుంటున్నా, "సంఘమిత్ర" కలం పేరుతో వ్రాయడం ప్రారంభించింది ఈ మధ్యనే. బహుమతిగా విర్చిన ఆంధ్రజ్యోతి ఆశీస్సులు, ప్రోత్సాహమిచ్చిన న్యాయ నిర్ణేతల నిర్ణయం- రచయితగా నా బాధ్యతల్ని స్పష్టీకరించాయి. ఆ బాధ్యతల్ని నిర్వర్తించే ప్రయత్నం చేసేందుకు మాటిస్తూ,

—'సంఘమిత్ర', విశాఖపట్నం

చెప్పాడు. అప్పల్రాజు అదే మాట రామయ్యతో అన్నాడు.

"ఆడి మొకం, ఆడికేటి తెల్సు? కూలిముండా కొడుకు" రామయ్య కసిరేడు.

అప్పల్రాజుకు రామయ్య సమాధానం రుచించలేదు. 'అయితే ఈ గవర్నమెంటుజ్జోగంలో పెద్దాఫీచర్ల యిల్లకాడ పన్లు సెయ్యాల్సిందేనన్నమాట' — అప్పల్రాజు అనుకున్నాడు. 'అంతే, అంతే!' అప్పల్రాజుకు సూరమ్మ కనిపించింది.

మరైతే మేస్త్రీ చెప్పిందంతా అబద్ధమేనా?

* * *

మూడో రోజు సాయంత్రం —

అప్పల్రాజు యింటికొచ్చిందే తడవుగా, వంటిమీది గుడ్డల్ని గబగబ విప్పి ఉతకడం ప్రారంభించాడు.

"రోజూ ఈ ఉతుకునేట్రా, మీ అయ్య సేసేవోడు కాడా వుజ్జోగం? శనోరం గుడ్డలు కడ్తే మళ్ళీ శనోరం వచ్చీదాకా అయే!" సూరమ్మకు కొడుకు ధోరణి నచ్చలేదు.

"ఏం సెయ్యమంటావే. ఆ గుంటది రోజూ గుడ్డల్ని కరాబు సేత్తోంది. సెంక దింపితే ఏడుపు. ఆలయ్య నాగే సవారి బాగా మరిగింది. గుంటదేడిస్తే సాలు, ఆ యమ్మగోరికి కోపం " అప్పల్రాజు విసుక్కున్నాడు.

మేస్త్రీ గురవయ్యొచ్చాడు "అప్పల్నాజూ! ఏటి సేత్తనావురా" అంటూ.

"రా మేస్త్రన్నా. సూడీడి సోద్దెం. సంటిగుంటని సెంకనేసుకోవడం నీతో రోజంతా రాళ్లు మోయిడం కన్న కట్టమైనట్టు సెప్తుండు" సూరమ్మ మేస్త్రీ గురవయ్యతో ఫిర్యాదు చేసింది.

"నాల్రోజునాగు, సూత్తుండు. ఆడే సదురుకుంటడు" మేస్త్రీ నవ్వుతూ, అప్పల్రాజు తల్లికి ధైర్యం చెప్పాడు.

మేస్త్రీ గురవయ్య కాసేపు ఆ మాటా, ఈ మాటా చెప్పాడు. అప్పలరాజుకు మేస్త్రీ చెప్తున్నదేం వినిపించడం లేదు. వుండుండి మధ్యలో అందుకున్నాడు.

"గవున్నమెంటోల్లన్నవే, ఆళ్ళెవరో నీ కెరికా?"

సందర్భం లేకుండా అప్పల్రాజు వేసిన ప్రశ్నకు మేస్త్రీ వాక్ప్రవాహం ఆగింది.

"ఎవుల్రా?" మేస్త్రీ అడిగాడు.

"అదే మీ వూరొచ్చినారని సెప్పేవు"

"ఆ! ఆ!" మేస్త్రీ జ్ఞాపకం తెచ్చుకున్నాడు.

"నాకు మాతరం ఏటెరికిరా! ఆ యేళ గవున్నమెంటు ఆఫీచర్ల మంజెప్పి మా వూరొచ్చి, యీడెవరైనా 'కంబారితనం' సేస్తండ్రా అనడిగినార్రా. మాం ఒక పదిమంది ముంటం. పేర్లడిగి, మా కామందుల్తో ఏటో సెప్పారు. కాయితాలు రాయించినారు. తర్వాత మాకాల్తో ఏనాటి చంబందం లేదనీ, గవున్నమెంటు ఆర్డు పెకారం మేం యిడుదలైపోనామని సెప్పారు. అంతేన్రా- నానీ వూరు పారొచ్చి తాపీ పని నేర్సినాను" మేస్త్రీ చెప్పాడు. మేస్త్రీ యిదివరలో ఈ కథ అప్పల్రాజుకు చాలా మార్లు చెప్పాడు.

అప్పల్రాజు నవ్వాడు. "సీ! మువ్వొత్తి కూలిముండాకొడుకువి. నీకేటీ తెల్దు" అన్నాడు.

* * *


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372

TELEPHONE: (718) 565-1202

By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# కదలే చరిత్రమై

నాకు జ్ఞాపకం ఉంది
చేతులకూ కాళ్ళకే కాదు
మనస్సుకూ పడిన సంకెళ్ళతో
సంకెళ్ళ ధ్వనిలో అనుభవిస్తూ సంగీతం
బ్రతుకు కోసం పడే ఆరాటం
చిత్ర పటంలో చెట్లకు వేసిన పూలు పండ్లూ
అద్దాల బీరువాలో రంగుల ఆదర్శాలూ స్వప్నాలూ
ఉదయాన్ని భ్రమింపజేసే జ్వలదహంకారం
ప్రవాహాన్ని తలపింప జేసే సరద్ ఆశాస్వరం

నాకు జ్ఞాపకం ఉంది, ఆ క్షణాలు
పక్షులవలె గగనంలో ఎగిరిపోయినవీ
చిలకలవలె పంజరంలో నిలచినవీ
పిల్లల చేతిలో ఆట వస్తువులై ఆడినవీ
జేబులో చిల్లర వలె మిగిలినవీ

శాంతి శాలల్లో కూర్చొని తీరిగ్గా
కాలానికి శ్రుతికలిపే సంగీతమూ
దూరంగా దహించే అగ్ని రూపాలను
చిత్రాలు తీసి చూపే ప్రదర్శనలూ

నాకు జ్ఞాపకం వుంది
ఆహారం కోసం ఆరంభమై స్పర్థతో
భూమి కోసం విస్తరించే స్వార్థగతితో
అధికారం సంపదపై ప్రేమతో జటిలమై
ఎట్లా వ్యూహమైందీ మానవ జీవితం.

మొన్న ఏ ప్రశ్న ఎరుగని శిలాగణం
నిన్న ఏదో ప్రశ్నించడం నేర్చుకుంది
నేడు ఒకొటొకటే సమాధానమైంది
కదలే ప్రజాశక్తుల చరిత్రమై.

— మాదిరాజు రంగారావు

గతనెల గళ్ళనుడికట్టు - సమాధానం
బంగారు సరోజినీదేవి.




For Your Legal Needs in the Tri-State Area

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

(914) 634-3696 — (914) 634-4004 (evenings)

P A U L R. R A J A N

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991
Member of NJ & NY Bar

MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

గల్పిక

# విప్లవకారుడు

ఆయన పెళ్ళి చేసుకున్నాడు. ఆయన పూజా మందిరంలో వున్న దేవుడుగాక, ఆవిడ ఒక దేవతను తెచ్చింది. ఇద్దరూ కీచులాడుకున్నారు. పూజా మందిరంలో అగ్రస్థానం దేవుడిదా, దేవతదా?

పురోహితుణ్ణి పిలిచారు. "మీరు అనవసరంగా కీచులాడుతున్నారు. ఆ దేవత ఆ దేవుడికి భార్యే తప్ప విడిచి మరొకటి ఏమిటేమ్నా కాదు!" అన్నాడు పురోహితుడు.

భార్యా భర్తలకు రాజీ కుదిరింది. వాళ్ళ కడుపున నాలుగు కాయలు కాశాయి. స్వతంత్ర భారతంలో వాళ్ళు విదేశీ చదువులు చదివితే గాని పైకి రారని తల్లిదండ్రులు వాళ్ళను క్రైస్తవ బళ్ళలో వేశారు. వాళ్ళు చదువు పూర్తి అయ్యేలోపల ఏసుక్రీస్తే దేవుడనీ, సిలువను మెడలో తగిలించుకుని కళ్ళకు అద్దుకోవచ్చుగాని, దేవుళ్ళను, దేవతలను పూజించడం మూఢ విశ్వాసమని అన్నారు.

మళ్ళీ సంఘర్షణ మొదలయింది. పురోహితుణ్ణి పిలిచారు.

"క్రీస్తు అనగా ఎవరు? మన కృష్ణుడే. జైల్లో పుట్టాడు. అసలు దేవుడు ఒకడే. మనం అతనికి ఏవేవో పేర్లు పెట్టుకుని తగాదా పడతాం తప్ప వేడిచి మరొకటి ఏమిన్నా లేదు" అన్నాడు పురోహితుడు.

కూతురుకి పెళ్ళి చేశారు. అల్లుడు అత్త వారింటికి వచ్చి పూజామందిరం నిండా దేవతలను, గోడలమీద ఏసుక్రీస్తు పటాలను చూసి, "మీ మొహాలు మండా, మీరింకా ఈ రాతి యుగంలోనే వున్నారా?" అంటూ విగ్రహాలను, పటాలను విసురుపుచ్చుకుని వీథిలో పారేశాడు.

మామగారు, బావమరుదులు అతన్ని విప్లవకారుడని పోలీసులకు అప్పగించారు. అతనిమీద నాస్తికుడని చార్జి పెట్టలేదు. ఆస్తి హక్కులకు విరోధి అని, సాయుధ విప్లవవాది అని, రాజ్యాంగాన్ని నాశనం చేయచూస్తున్నాడని పేరు పేరు సెక్షన్లలో చార్జీలుచేశారు.

అన్ని ఆరోపణలు నిజమేనని అల్లుడు ఒప్పేసుకున్నాడు.

కొడవగంటి కుటుంబరావు

DONOT SMILE!!!

It isn't television that keeps people from attending football games; it's the high cost of tickets that keeps them home.

**Answers to Telugu Jyothi's twenty questions**

1. Car 2. 10,000 °F. 3. Tornadoes 4. 186,283 miles per second. 5. Mercury 6. Pluto 7. Russia 8. 50,000°F 9. Six 10. Cumulus, Cirrus, Nimbostratus, Cumulonibus, Altocumulusand, Strato cumulus 11. The European Economical Communities 12. Second 13. 1100 feet per second 14. E 15. James A. Garfield 16. Babu Rajendra Prasad 17. The earth is 93,000,000 miles away from the sun. 18. The two reasons are the great distance and the instability of the earth's atmosphere. 19. The earth's crust is made up of mostly igneous, sedimentar and metamorphic rocks. These rocks contain mostly silicon and oxygen but may also inclde aluminum, iron, calcium, sodium and magnesium. 20. The atomic weight of an atom can be found by adding the number of protons and neutrons.


You have a friend



FOR YOUR EVERY BANKING NEED

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు.150/-లు గెలుచుకున్న రచన

# భావుకతకు భాష్యం

## — అవధానుల విజయలక్ష్మి

''మరో గంటలో పెద్ద వానొచ్చేట్లుంది'' దట్టంగా మబ్బులు పట్టిన ఆకాశం వంక చూస్తూ అంది శ్రీమతి.

''చాలా పెద్ద వాన పడితే బాగుంటుంది. దెబ్బతో వేడి తగ్గిపోతుంది'' కిటికీలోంచి బయటకు చూస్తూ అన్నాను.

''అవును డాడీ...వానొస్తే ఎంచక్కా డాబా మీదికి వెళ్ళి 'వానా వానా వల్లప్ప' తిరగొచ్చు... చిన్న చిన్న పడవలు చేసి నీళ్ళలో వదలొచ్చు!'' నాలుగో క్లాసు చదువుతున్న మా ఆఖరుది కళ్ళు చక్రాల్లా తిప్పుతూ అంది.

''ఏహే! నీ కెప్పుడూ ఆట గొడవేనే! నాకైతే పెద్ద వాన పడుతున్నప్పుడు ఎంచక్కా మంచంమీద దుప్పటి కప్పుకుని పడుకొని ఏ టార్జాన్ కామిక్కో చదువుకోవాలనుంటుంది'' — చెల్లెలి చిన్నతనానికి జాలిపడుతూ అన్నాడు మా రెండోవాడు.

''నాకైతే నీలా ఇంట్లో బద్ధకంగా పడుకోవాలనుండదు. రోడ్డుమీద జంయిమని సైకిలు తొక్కుకుంటూ పోవాలనుంటుంది'' తమ్ముణ్ణి వెక్కిరిస్తున్నట్టు చూసి అన్నాడు పెద్దవాడు.

''నీకోయ్?'' శ్రీమతివైపు చూస్తూ అడిగాను.

''వేడి వేడి పకోడీలు తింటూ...ఆవిర్లు కక్కుతున్న టీ తాగుతూ తక్కువ వాల్యూమ్‌లో రేడియో పెట్టుకుని పాటలు వినాలనుంటుంది'' చెప్పింది శ్రీమతి.

''మరి మీకెలా వుంటుంది డాడీ?'' ఆఖరిదడిగింది కుతూహలంగా.

''ఆ టైములో నాకు మీ అందర్లాగా తిండిమీదా, ఆటలమీదా, పుస్తకాలమీదా ధ్యాసుండదు. ఇవన్నీ ఎప్పుడూ వుండేవే! ఎప్పుడో అరుదుగా కనపడే ప్రకృతిలోని దృశ్యాల్ని ఎంజాయ్ చెయ్యాలన్నదే నా తత్వం. పెద్ద వాన పడుతున్నప్పుడు మొదటి అంతస్థులో అద్దాల కిటికీ పక్కన కూర్చొని ఫోరున వర్షించే ఆకాశాన్నీ, ఆ వర్షపు జల్లులో తడిసిపోతున్న ప్రకృతినీ అలా చూస్తూ కూర్చోవాలనుంటుంది. అలా చూస్తూ ఎన్ని గంటలు గడిపినా విసుగెయ్యదు!'' గర్వంగా చెప్పాను.

కాస్త పెద్ద మాటలు వాడానేమో మా ఆఖరుదానికి అర్థంకాలేదు.

''నాకేమీ అర్థమవలేదు నాన్నా!'' అనేసింది.

''నీకు అర్థమవదే తల్లీ...అదే భావుకత అంటే!'' అన్నాను.

''భావు...భావుకతా? అంటే?''

''అంటే...అంటే... ప్రకృతి... అంటే నేచర్... అంటే ఈ చెట్లూ, కొండలూ...ఈ ఇళ్ళూ... వీటి మధ్య తిరిగే జంతువులూ, మనుష్యులూ... వీటన్నిటిలోని అందాల్ని చూసి ఆనందించడమన్నమాట!'' కాస్త అర్థమైనట్లే చెప్పగలిగాననుకున్నాక రిలీఫ్‌గా నిట్టూర్చాను.

''అంటే అర్థమైంది నాన్నా. వర్షం పడుతుంటే ఇవన్నీ నీకు ఎంతో అందంగా కనిపిస్తాయన్న మాట! కిటికీ పక్కన కూర్చుని అవన్నీ చూస్తుంటే నీకెంతో హాయిగా, సరదాగా వుంటుందన్నమాట!''

''వెరీ గుడ్! యు ఆర్ ఎ క్లవర్ బేబీ!'' అన్నాను పాపాయి గెడ్డం పట్టుకుని ఊపుతూ.



వర్షం రానే వచ్చేసింది. ఠప్ ఠప్‌మని పెద్ద చినుకులతో మొదలై...డాబామీది డ్రెయిన్ పైపు లోంచి నీళ్ళు పెద్ద చప్పుడుతో దబదబా పడేంత పెద్దదయింది.

పాపాయి కాస్సేపు డాబా ఎక్కి 'వానా వానా వల్లప్ప' తిరిగింది కాని, వాళ్ళమ్మ కోప్పడడంతో కింది కొచ్చేసి వరండా పక్కన వున్న చిన్న కాలువలో కాగితం పడవలు వదలడం మొదలెట్టింది.

బయటి కెళ్ళడానికి పెద్దాడికి సైకిలూ, చదువు కోవడానికి రెండో వాడికి కామిక్సూ లేక ఇద్దరూ కేరమ్స్ ఆటలో పడ్డారు.

పకోడీల ప్రయత్నంలో వంటింట్లో ఉల్లి పాయలు తరుగుతూ ముక్కూమొహం ఏకం చేసేసుకుంటోంది శ్రీమతి.

వాళ్ళంతా జీవంలేని బొమ్మల్లా కనిపించారు నా కళ్ళకి. వాళ్ళమీద జాలీ, నామీద నాకే గౌరవం ఒక్కసారే కలిగాయి.

కిటికీకున్న అద్దాల తలుపులు వేసేసి దగ్గరగా వాలుకుర్చీ నీడ్చుకుని తీరిగ్గా వెనక్కు వాలాను.

ఆకాశంలోంచి రాలిన ఒక్కొక్క చినుకూ కిటికీ అద్దాన్ని టప్‌మని కొట్టుకుని పాములా మెలికలు తిరుగుతూ కిందికి జారుతోంది.

రోడ్డుమీద నడుస్తున్న మనుష్యుల చేతుల్లో గొడుగులు ఒకదాని తర్వాతొకటి టకటకా తెరుచు కుంటున్నాయి. గొడుగుల్లేని మనుషులూ, కుక్కలూ, ఆవులూ, మేకలూ అన్నీ దుకాణాల అరుగులమీదా, చెట్లకిందా తలదాచుకుంటున్నాయి.



## రచయిత్రి స్వపరిచయం

వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్‌లో ఎక్కౌంటెంట్‌గా పనిచేస్తున్న నాకు వృత్తిమీద ఎంత మక్కువో, ప్రవృత్తి మీద కూడా అంతే. కానీ ఉద్యోగం, ఇల్లు, పిల్లలూ ఈ మూడు బాధ్యతలమూ బాలెన్స్ చేయడంలో నాకిష్టమైన పని 'మంచి పుస్తకాలు చదవడం' తగ్గిపోతోందేమోనని భయ మేస్తుంటుంది ఒక్కొక్కసారి. కొడవటిగంటి, రాచకొండ, చలం, రంగనాయకమ్మ, లత, వీళ్ళంతా మారు మూలల్లో నిక్షిప్తమై వున్న భావాల్ని కదిలిస్తే, నాన్నగారు శ్రీ సామవేదుల సీతారామశాస్త్రిగారు, అమ్మ శ్రీమతి వెంకటరత్నం, శ్రీవారు జగన్నాథరావుగారు కదలిన ఆ భావాలను కాగితం మీద పెట్టడానికి ఉత్సాహాన్నిచ్చారు.

ఆంధ్రజ్యోతిలోనే 1986 దీపావళి కథల పోటీలో ఉత్తమ కథ బహుమతి పొందిన నా 'లాన్‌మోవర్' కథ నాకో చక్కని నిజాన్ని చెప్పింది — ఏ మంచి కథైనా తన ప్రభావాన్ని చూపించేది యువతరం మీదనేనని! కొత్తగా తెలిసిన ఆ నిజం నా బాధ్యతను మరింతగా పెంచినట్లు అనిపిస్తోంది.

—అవధానుల విజయలక్ష్మి, నాగపూర్

జోరుగా కొడుతున్న జల్లునించి ఆ అరుగులూ. చెట్లూ వాళ్ళని పూర్తిగా రక్షించలేకపోతున్నాయి.

భోరున కురుస్తున్న ఆ వర్షంలో...పల్చని నైలాన్ తెర వెనుకనుంచి కనబడుతున్నట్టు...మసక మసగ్గా...తమాషాగా వుంది ప్రపంచం. అద్భుతం గానూ వుంది!

అలా ఎంతసేపు కూర్చున్నానో నాకే తెలియదు.

ఇంతలో రివ్వున పరిగెత్తుకొనొచ్చింది పాపాయి.

"నాన్నా...నాన్నా...ఇందాక నువ్వన్నావు చూడు బావు...ఏంటమ్మా అది....బావు....."

"బావు కాదు 'భావు'! భావుకత" సరిచేశాను.

"అదే నాన్నా...ఆ కతంటే నాకస్సలు ఇష్టం లేదు!" — 'ఈ కూరంటే నాకస్సలు ఇష్టంలేదు' అన్న విధంగా మొహంపెట్టి అంది.

"ఏం తల్లీ...ఎందుకిష్టం లేదు?" ఆశ్చర్యంగా అడిగాను.

"మరే...అటు చూడు నాన్నా...ఆ బీద వాళ్ళందరికీ గొడుగుల్లేవుగా? చెట్ల కింద నిల్చుని ఎలా తడిసిపోతున్నారో! పాపం ఆ అరుగుమీద ఆ కుక్కపిల్ల చూడు నాన్నా ఎలా ఒణికిపోతుందో! అదిగో అక్కడ....దూరంగా నీకు కనబడ్డం లేదూ?...ఆ...అదే....ఆ గుడిసెలో మనుష్యులు చూడు కప్పలోంచి నీళ్ళు అలా కారిపోతుంటే ఎలా ముడుచుకుని కూర్చున్నారో!..మరి...మరి...ఇవన్నీ చూస్తూ కూర్చుని సరదాపడ్డమే...బావు...భావు... భావుకత అన్నావు కదా...అందుకే....అందుకే నా కదంటే ఇష్టంలేదు!"

నిశ్చేష్టుడనై చూస్తూ వుండిపోయాను.


We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

◇ Checking and Savings Accounts (at New York Branch)

◇ Certificates of Deposit including Euro dollar deposits

◇ Remittance Facilities

◇ Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# కాలమ్ మదాటుని కథ

తమ్ముడు రాంగ్ పార్కింగ్‌చేసి సైకిల్ని రక్షకభటుల పరం చేయడంతో ఆఫీసునుంచి లెఫ్ట్‌రైట్ కొడుతూ ఇంటికొచ్చి అలసటతో నిస్సత్తువ గా కుర్చీలో కూలబడ్డాను.

'ట్రింగ్ ట్రింగ్...... ట్రింగ్ ట్రింగ్' అదేపనిగా ఫోను మోగటం ప్రారంభించింది. "ఇంటికి రావడం పాపం. క్షణం కుదురుగా వుండనీయదు వెధవ ఫోను. పైగా యాభైశాతం రాంగ్ నంబర్లే"–విసుక్కుంటూనే హలో అంటూ ఫోనందుకున్నాను.

"చక్రరావు నువ్వేనా?" కరుగ్గా వినవచ్చింది అవతలినుంచో కంఠం.

"ఆ... నేనేనండీ. ఏం కావాలి? మీరెవరు?"

"వెధవ్వేషాలెయ్యకు! నీకూ పెళ్ళికావలసిన ఓ చెల్లెలుందున్న సంగతిమర్చిపోయి నట్టున్నావ్!"

అవాక్కయిపోయాను. తేరుకోడానికి ఓ నిముషం పట్టింది నాకు. రోషం ముంచుకొచ్చింది.'తలాతోకా లేకుండా ఏమిటీ వెధవ్వాగుడూ వీడూను. అసలు వీడెవడు? నేనేదో తప్పుచేసినట్టు నాకు నీతులు చెబుతున్నాడు!'

"ఇక నటించకు. నా ఇంట్లోకొచ్చింది గాకుండా నా కూతురి చేయి పట్టు కుంటావా. ఎన్ని గుండెలు రా నీకు! పరువునష్టం దావా వేసి జైలు వూసలు లెక్క పెట్టించేవాణ్ణి. బంధువ్వికాబట్టి బతికిపోయావ్! తీరిగ్గా తేరుకుని క్షమాపణ చెప్పు. రాసుకో ఫోన్ నంబరు 3477"–క్లిక్‌మని ఫోన్ పెట్టేసిన చప్పుడు.

అప్పుడే వంటగదిలోంచి చీరచెంగుకు చేతులు తుడుచుకుంటూ హాల్లోకొచ్చిన

## హలో హలో ఓ అమ్మాయి!

అమ్మ "ఎవర్రా అబ్బాయ్!" అంటూ అడిగింది.

"ఏముంది? ముక్కూ మొహం తెలియని చెంచాగాడెవడో పనీపాటాలేక ఊరికే అరుస్తున్నాడు. నేను తన కూతురిచేయి పట్టుకున్నానట. అందుకని తనకు ఫోను చేసి క్షమాపణ చెప్పుకోవా లట. పెద్ద రాజకీయ నాయకుడిలా నోరూ వీడూను" అంటూ విషయమంతా వివరించాను.

"త్రీ ఫోర్ డబల్ సెవనా!" ఆశ్చర్యపోయింది. "మీ మామయ్యరా! అయినా నీతో అలా ఎందుకు మాట్లాడతాడు? పైగా కాబోయే అల్లుడివి. సరిగ్గా ఫోనుచేసి చూడు".

నంబరు డయలుచేయగానే కొంచెం బొంగురుగా వున్న కంఠం 'హలో' అంది. అత్తయ్యగా గుర్తించాను. "నోటికొచ్చినట్టల్లా మాట్లాడి హద్దుమీరడం ఏం బావుండదనుకుంటాను. కొంచెం మర్యాదగా మాట్లాడడం నేర్చుకోమనండి. మీ అమ్మాయి చేయి పట్టుకోవలసిన అగత్యం నాకేం పట్టలేదు." నా కోపం తారాస్థాయినందుకుంది.

"ఎవరూ చక్రరావా! ఒక్క క్షణం శాంతించు నాయనా, ఇప్పుడెవరేమన్నా రని" ఆవిడ అనునయంగా అడుగుతోంది.

"ఇంకెవరు–మీ ఆయనగారు!" అంతెత్తున లేచాను. ఒక్క క్షణం నిశ్శబ్దం. వెంటనే తెరలు తెరలుగా పడీపడీనవ్వుతోందావిడ.

"మీ మామయ్య ఏదో అర్జంటు పనుందంటూ హైదరాబాద్ వెళ్ళారు నిన్న సాయంత్రం బస్సులో. ఎల్లుండికి్కానీ రావడానికి వీలుపడదన్నారు. నీకు ఫోను చేసింది మా 'స్వర్ణ'. అప్పుడప్పుడూ అబ్బాయిల కంఠాల్ని అనుకరిస్తూ ఫోన్లుచేసి స్నేహితురాళ్ళను ఏడిపిస్తూ వుండడం దానికి అలవాటు. ఏమీ అనుకోకు నాయనా. నేను మందలిస్తాలే" అని ఫోన్ పెట్టేసిందావిడ.

తరువాత రెండు నెలల పదమూడు రోజులకు మామయ్య కాస్తా 'మావగారు' అయికూచున్నాడు. ఇప్పటికీ అడపాదడపా వీథిగుమ్మం దగ్గర్నుంచి మా ఆఫీసర్ కంఠాన్ను కరిస్తూ పిలిచి నా ప్రాణాలు తోడేస్తూంటుంది సుమండీ!

—పొట్నేడి చక్రరావు

LIVE CONCERT OF KATHAK DANCE
by. Sri. Satyanarayana Charka
Accom: Sitar : Mr. Mothar
Tabla : Mr. K. Prashanth.
Saturday Dec. 11, 1987 8:00 p.m.
LUCY STONE HALL AUDITORIUM, RUTGERS UNIV., N.J. Call (201) 249-8471 for details
DONATION: $5 [Students $3].


Century 21 REALTOR MLS

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- o Buying a home
- o Selling a home
- o Commercial and Investment propert
- o Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



**LAKSHMI VADAPALLI, M.D.**

ANNOUNCES THE OPENING OF HER OFFICE

For

**INTERNAL MEDICINE**

**AND**

**DIABETES**

at

1950 Highway 27
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Office Hours By Appointment
**Telephone (201) 821-0873**

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు. 150 గెలుపొందిన రచన

# వేషం

— కె.వి.ఎల్.ఎన్. ప్రకాష్

"ఇద్దరు అన్నదమ్ములున్నారు. వాళ్లిద్దరూ ఒకేసారి... అంటే... ఒకే రోజున కొన్ని నిముషాల తేడాలో పుట్టారు. గమ్మత్తేమిటంటే వాళ్లిద్దరూ ట్విన్స్ కారు. ఇదెలా సాధ్యం?" సిద్ధార్థ అడిగాడు.

మా ఆఫీసులో పనిచేస్తున్న వాళ్లం ప్రతి ఏడాది లాగానే ఆసారి కూడా గండిపేటకి పిక్నిక్‌కి వచ్చాం. భోజనానంతరం మా యువజన మంతా విడిగా కూర్చున్నాం. భుక్తాయాసం తీరాలి కాబట్టి ఇది 'జోజోటైం' అన్నాడు రఘు."ఆఫీసులో ప్రతిరోజు చేసే పని అదే కదా ఈరోజు వరసమార్పు" అని,క్విజ్ టైం ప్రతి పాదించాడు సిద్ధార్థ. ప్రతివారు ఓ ప్రశ్న అడగాలి. జవాబు చెప్పిన వారికి పది మార్కులు. ఎవరూ జవాబివ్వలేకపోతే ప్రశ్న అడిగినవారికి ఇరవై మార్కులు.

సిద్ధార్థ ప్రశ్నకి ఎవరం జవాబివ్వలేకపోయాం. అతనే ముడివిప్పాడు "ఆ సోదరులిద్దరు ట్రిప్లెట్స్ లోని జంట అన్నమాట. వాళ్లని ట్విన్స్ అనలేం కదా!"

"ఇప్పుడు మీ వంతు" అంది సుప్రియ నా వంక తిరిగి. నా మెదడు ఉరకలు వేసింది. ఆఫీసులో సుప్రియ నాతో,సిద్ధార్థతోనే చనువుగా వుంటుంది. నేనూ సిద్ధార్థా మంచి స్నేహితులమే అయినా ఆమె ప్రేమకై పోటీపడుతున్నాం. ఇప్పుడు నేను కూడా సిద్ధార్థకి తీసిపోననిపించే ప్రశ్న వేయాలి. ఎలా?... ... మెరుపులా స్ఫురించింది. గొంతు సవరించుకున్నాను. "పంథొమ్మిది వందల నలభై అయిదులో మన ప్రధాని పేరేమిటి?"






అప్పటికి మనకి ఇంకా ఇండిపెండెన్స్ రాలేదు కదా అని సుబ్బారావు, నెహ్రూనా అని సంశయిస్తూ సుప్రియా అన్నారుగాని, రఘు, కృష్ణ తెలీదు అన్నారు. అంటే... నేనీ మెలిక విప్పితే సుప్రియ ముగ్ధురాలయిపోతుంది. అయితే పిన్నీసుతో పెద్ద బెలూన్‌ని పొడిచినట్లు అన్నాడు సిద్ధార్థ "నలభై అయిదులో మన ప్రధాని ఎవరు అన్నది కాదు ప్రశ్న. అందుకనే ఇప్పుడూ అప్పుడూ మన ప్రధాని పేరు రాజీవ్ గాంధినే!"

"బ్రిలియంట్!" అంది సుప్రియ, ఆ ప్రశ్న అడిగిన నన్ను ఉద్దేశించి కాదు- దానికి సులువుగా సమాధానం ఇచ్చిన సిద్ధార్థని ఆరాధనగా చూస్తూ. నా హృదయాన్ని బ్లేడ్‌తో పెన్సిల్‌లా చెక్కుతున్నట్టు బాధపడ్డాను.

"మార్కులన్నీ మీరే మూటకట్టుకుంటే ఎలా?" అంది సుప్రియ. "ఇప్పుడు నేను అడగాలి కదూ? సరే! దిలీప్ కుమార్ అసలు పేరు ఏమిటి?"

సిద్ధార్థ ఆలోచిస్తున్నట్లు వుండిపోయాడు. అతన్ని, సుప్రియని చూస్తూ "యూసఫ్ ఖాన్" అన్నాను గర్వంగా.

'యూ హావ్ నో బ్రైన్' అన్నట్టు చూశాడు సిద్ధార్థ నా వంక. సుప్రియ మొహంలో అప్రసన్నత, చిరాకు కనపడడంతో అర్థమయ్యింది నాకు ఆ చూపుకి అర్థం. తనకి ఇరవై మార్కులు రాకుండా చేసిన నా మీద సుప్రియకి కోపం రావడంలో ఆశ్చర్యం ఏముంది? అయితే సిద్ధార్థకి సమాధానం తెలిసీ నోరు విప్పలేదన్నమాట! అఖండుడు, అసాధ్యుడు!అంతే కాదు ఉత్త దుర్మార్గుడు. చెక్కిన నా హృదయానికి ఉప్పు కారం అద్దినట్టు విలవిలాడాను.

ఈసారి ప్రశ్న అడగాల్సిన సుబ్బారావు అటు ఇటూ చూసి గుప్పెటితో మన్ను తీసి "ఈ

## రచయిత స్వపరిచయం



“నువ్వు పెద్ద పేరున్న రచయితవోయ్!” అంటారు ఫ్రెండ్స్- నా పేరు కామరాజుగడ్డ వెంకట లక్ష్మీ నారాయణ ప్రకాష్. నువ్వు కెమికల్ ఇంజనీరువి అన్నారు ఆంధ్ర యూనివర్సిటీ వారు. అంతే కాదు సైంటిస్ట్‌వి కూడా అంటున్నారు రీజినల్ రిసెర్చ్ లాబొరేటరీ (హైద్రాబాద్) వారు. ముందుగా రచ యితగా గుర్తించింది, ప్రోత్సహించినదీ ఆంధ్రజ్యోతి వారు.

నవ్వటం కన్నా నవ్వించటం, వ్రాయటం కన్నా చదవడం, అంతకన్నా వ్రాయాలనుకుని వ్రాయక పోవటం ఇష్టమయిన విషయాలు... చదవటం కోసమే చదవని వారికోసం వ్రాయటం కోసమే కాని రచనలు చేయాలన్న ఆశయం.

దాదాపు వ్రాసిన ప్రతికథకి బహుమతి అందుకున్న శ్రీమతి శ్రీ ఉదయిని, ప్రతిరోజు కొత్త కథకై ఎదురు చూసే ప్రసాద్, ప్రమోద్‌లు... ఇదీ మా కథ.

— కె.వి.ఎల్.ఎన్. ప్రకాష్

గుప్పెట్లో రేణువులు ఎన్ని వున్నాయి అని అడగచ్చా?” అన్నాడు.

“నీకు సమాధానం తెలియని ప్రశ్నలు అడగ రాదు” అన్నాడు రఘు.

“మరి ఏ ప్రశ్న అడగాలి?” సుబ్బారావు తలగోక్కున్నాడు.

“ఇక నువ్వేం ప్రశ్నలు అడగక్కర్లేదు! నువ్వు అడగడం, దానికి రఘు జవాబివ్వడం అయిపోయిందిగా!” సిద్ధార్థ అన్నాడు. అందరూ నవ్వారు- నేను తప్ప. సుప్రియ అతనివంక మెచ్చుకోలుగా చూడడం గమనించాను.

రఘు ఓ పుల్లతో గొంగళి పురుగులాంటి పురుగును ఎత్తి చూపిస్తూ “ఈ పురుగు పేరేమిటి?” అని అడిగాడు.

“పుల్లకి ఎటుపక్క వున్నదాని గురించి అడుగుతున్నావు?” సిద్ధార్థ అడిగాడు. రఘుకి కోపం ఎక్కువ అని తెలిసినా అందరం నవ్వేశాం - నాతో సహా! రఘుకి కోపంతో పాటు ఉక్రోషం కూడా వచ్చింది. బెదిరిస్తున్నట్టు తన చేతిలో వెలుగుతున్న సిగరెట్‌ని సిద్ధార్థ ముక్కుకి అతి దగ్గరగా వుంచాడు.

సిద్ధార్థ కదలలేదు. సిగరెట్ వంకే తదేకంగా చూస్తూ అన్నాడు “ఇరవై రూపాయిలు ఇస్తే దాన్ని ముద్దుపెట్టుకుంటా!” అని. ఒక్క క్షణం ఆలస్యం చేయలేదు రఘు - జేబులోంచి కొత్త ఇరవై రూపాయిల నోటు తీసి సిద్ధార్థకి ఇచ్చాడు. అతను దాన్ని-అంటే ఇరవై నోటుని- ముద్దుపెట్టుకుని తన జేబులో పెట్టుకున్నాడు.

గొల్లున నవ్వాం అందరం. పైట జారిపోయిందని కూడా గమనించకుండా విరగబడి నవ్వింది సుప్రియ.

ఈ రోజున సిద్ధార్థకి ఏమన్నా పూనిందా? గత ఆరు నెలల నుంచి నేను, సిద్ధార్థ హోరా హోరీ తాపత్రయ పడుతున్నాం సుప్రియ వలపును పొందాలని. ఈ రోజు వాడు విజృంభించి నా అన్నాళ్ళ శ్రమని త్రుటిలో మటుమాయం చేశాడు. నా బుర్ర మొద్దుబారి పోవడంతో సిగరెట్ వెలిగించడానికి దూరంగా కదిలాను. (సుప్రియకి సిగరెట్లంటే ఎలర్జీ!)

నేను తిరిగి వచ్చేటప్పటికి రాజకీయాలు చర్చిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో రాజకీయ నాయకులు వేషాలు మార్చటం ఘోరమనీ తప్పని అంటున్నాడు రఘు. “ముస్లింలు ఎక్కువమంది వున్నారని ఆ టోపీ పెట్టుకోవడం... ఛీ! ఛీ! బాగా దిగజారి పోయారు!”

“అందులో తప్పేముంది? ఓటర్సుని ఆకట్టుకోవాలని వాళ్ల ప్రయత్నం” సుప్రియ అంది. నేను సిద్ధార్థ వంక కుతూహలంగా చూశాను. నిన్న ఈ విషయం మీదే యన్టీఆర్‌ని తూర్పార పట్టాడు నా దగ్గర మరి.

“మీరు పొరపాటుపడుతున్నారు సుప్రియ ‘గారు!” సిద్ధార్థ అన్నాడు. “అది ఆకట్టుకోవడం కాదు. ఇప్పుడు మీరు కట్టుకున్న చీర గార్డెన్ సిల్క్ కదూ? చాలా బాగుంది! పిక్నిక్‌కి వచ్చినప్పుడు ఈ చీర... మరి ఏదన్నా పేరంటానికి వెళ్లినప్పుడో? పట్టు చీర కట్టుకుంటారు. అంటే ఎక్కడికి వెళ్లినప్పుడు ఆ సందర్భానికి తగ్గ వేషం అన్నమాట. అంతేగాని దాన్ని ఓట్లకోసం ప్రాకులాటగా అనుకో కూడదు!” చాలా కన్విన్సింగ్‌గా చెప్పాడు. సుప్రియ అతని వంక ప్రశంసాపూర్వకంగా చూసింది.

అక్కడ అంతమంది లేకపోతే నా గుండెలు బాదుకునేవాడ్ని! నిన్న ఇంకోలా అని నా నోరు మూయించాడు. ఈ రోజున ప్లేటు తిప్పి, వేషం మార్చి సుప్రియని బుట్టలో వేస్తున్నాడు. అయితే సమయోచిత వేషం లేకపోతే విజయం సాధించలేం!- ఇప్పటి సిద్ధార్థే దానికి ఉదాహరణ.

*** *** ***

సూర్యుడు అస్తమించే ప్రయత్నంలో వుండగా మేం తిరుగు ప్రయాణం పట్టాం. బస్సు ఎక్కబోతుండగా ఓ అమ్మాయి మా దగ్గరకి వచ్చింది. ఆమె ఎందుకో సంశయిస్తూ నిలబడితే సిద్ధార్థ అడిగాడు “ఏం కావాలి?” అని.

“మీరేం అనుకోకపోతే చిన్న విన్నపం. నేను అనెంప్లాయ్‌డ్ గ్రాడ్యుయేట్‌ని. బ్యాంక్ పరీక్షలకి అప్లై చేస్తున్నాను. పరీక్ష ఫీజుకి నలభై రూపాయిలు కావాలి. మీరు సాయం చేస్తే మీ మేలు మరవను ఈ జన్మకి” అంటూ అప్లికేషన్ ఫాం, సర్టిఫికెట్స్ చూపించింది.

ఇందాక రఘు నుంచి తీసుకున్న ఇరవై నోటు తీసి ఇచ్చాడు సిద్ధార్థ. ఇంకెవర్నీ అడగకుండా థాంక్స్ చెప్పి వెళ్లిపోయింది ఆ అమ్మాయి. మా అందర్నీ చూస్తూ అన్నాడు “మూలిగే నక్కమీద పడే తాటికాయల్లాంటివి ఈ పరీక్ష ఫీజులు...”

అతని మాటలు పూర్తికానియ్యలేదు నేను. “వారం రోజుల క్రితం ఈ అమ్మాయి సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర కనబడి గాంధీ హాస్పిటల్లో వున్న వాళ్ళ తాతయ్యకి మందులు కావాలని చెప్పి అయిదారుగురి దగ్గర యాభై వసూలు చేసింది. ఇంకో గంట తర్వాత సినిమాహాలులో ప్రత్యక్షమయ్యింది!”

సిద్ధార్థకి నా మీదో, ఆ అమ్మాయి మీదో పట్టరాని కోపం వచ్చింది.

సుప్రియ అడిగింది అతని బదులు “ఆ అమ్మాయే ఈ అమ్మాయి అనీ, ఇదంతా మోసం అని తెలిసీ ఎందుకు ఆయన్ని హెచ్చరించలేదు?” అని.

“ఎందుకా?” నవ్వాను. “సమయోచితంగా సందర్భానికి తగ్గట్టు వేషం మార్చడం తప్పకాదని తీర్మానించారుకదా! తప్పో ఒప్పో, మీకే తెలిసి రావాలని నేను నోరు విప్పలేదు.”

సుబ్బారావు, రఘు నవ్వారు. సిద్ధార్థ మొహం నల్లగా, నలుపుకి నిర్వచనంలా మాడిపోయింది. అయిదారు క్షణాల తర్వాత సుప్రియ “మా అభిప్రాయం తప్పని చక్కగా నిరూపించారు” అని చిన్నగా నవ్వుతూ అంది.

ఆ ఒక్క మాట, ఆ చిరునవ్వు చాలు నా మనసు పులకరించడానికి. తిరుగు ప్రయాణంలో సుప్రియ నా పక్కన కూర్చోవడం అన్న సూచన చాలు-సిద్ధార్థ చిత్తుగా ఓడిపోయాడని చెప్పడానికి.

Once the war-intoxicated Ravana entered the nether worlds and wanted to fight with Bali(the great emperor who was sent to the nether worlds by Vamana and was protected by Himself). But Ravana was Surprised to see a huge person at the door, resembling a flame, dazzling and dreadful. Before giving him a fight, Bali asked Ravana to lift a huge ring (disc) which was lying down on the floor and bring it near him. Ravana repeatedly tried to lift the ring but failed and finally fell down, bleeding from all the outlets of his body. When Ravana came back to his senses and got up, Bali told him the following words.

"Listen Ravana, do not be too proud of your strength and power. The ring that you could not even move was just the ear ring of my great grand-father Hiranyakasipu. When the supreme Lord Narayana appeared as Narasimha Deva to kill Hiranyakasipu, a fight ensued between them and the ear ring fell down here. Now at least realize that the supreme Lord Narayana is beyond your imagination. Being so merciful to me, the Self-same Lord Narayana is protecting me and my Palace always standing at my gate. (In return to His receiving the threee steps as a charity from Bali)."

Bali continued " Now listen to the greatness of that Supreme Lord. That dreadful person standing at the door, formerly subdued all the Danavas and other powerful Lords and once I was also imprisoned by Him. He is as invincible as Death; none in the world can delude Him. He is the creator, preserver, destroyer and the Lord of all the worlds. Neither you, nor I nor any wise man can ever know Him, He being the Lord of the past, present and future. He is also called Time. All the animate and inanimate objects are under His control. He is the one who created the creator Brahma. Not only this four faced Brahma, but many, many, Brahmas are created by Him. He is the dispenser of the fruits of sacrifices and none in all the universes can even compare to Him, why talk about superior to Him. In spite of their great achievements, none of our forbears like, Vritra, Danu,Shuka, Shumba, Nishumba, Kálanemi, Kamsa Kaitabha, Madu and all other powerful Danavas, could even stand before Him for long and were killed by Him. As you are now, they were also inflated with pride and arrogance, were given to attachment to this body and finally met their death at His hands. That glorious Hari, that supreme Lord Narayana, He knew how to bringabout the destruction of all those who troubled the pious. He alone exists at the end of all dissolutions. He is called Kritanta, the Lord of Spirits and Death Himself. My great-grand-father Hiranyakasipu got so many boons that he should not be killed by any living or non-living entity;neither during day or night; neither on earth nor in the sky; neither by man nor animal and so on. In spite of all the boons he was killed by Lord Narayana appearing as Narasimha Deva."

When Ravana enquired to know more about Him, Bali continued; "He is the Lord Hari, Narayana, the protector of all the universes; He is also called Ananta, Kapila, Vishnu, Nrisimha, Kratudhma, sudhama and by millions of names. He is superior to all Devas, Danavas and one and all. He excells the twelve Adityas. He is the Adipurusha, who is encircled by flame, He is the supreme Yogi, beloved of His devotees. This Hari, with Discus, Conch, mace and lotus in His hands is the Yajna, Yajna purusha and Yajnabhokta and Karta. He is Bala, He is called in His four Vyuha forms as Vasudeva, Sankarshana, Pradyumna and Anirudha. All sages, desirous of liberation, meditate on Him. He who knows Him thus, is freed from all sin; he, who remembers, adores and worships Him all the time, attains all."

In spite of hearing all about Him , the foolish Ravana was determined to fight with Him and pursued his own evil ways.

[p.s.: Fearing the strength of Bali (whose great-grand-father's ear-ring Ravana could not even move), Ravana went away without even asking once more to fight with Bali]

---

HAPPY HOLIDAYS

- Telugu Finearts Society.

# భారతంలో చిన్నకథలు

ప్రయాగ రామకృష్ణ

## గురువు లేని విద్య

ధర్మరాజు, ఆయన తమ్ములు వనవాసం చేస్తున్నప్పుడు లోమ శుడు అనే మహర్షి వాళ్ళని చూడటానికి వచ్చాడు. కుశల ప్రశ్నలు అయిన తరువాత లోమశుడు "ధర్మరాజా! మీరు తీర్థ యాత్రలు చెయ్యండి. మనసు కొంత కుదుటపడుతుంది. తీర్థ యాత్రలు చేసుకుంటూ అక్కడి స్థల విశేషాలు తెలుసుకుంటూ కాలక్షేపం చెయ్యండి. కాలం ఇట్టే గడిచిపోతుంది" అని సలహా ఇచ్చాడు.

తరువాత పాండవులు పుణ్యక్షేత్రాలు దర్శించడానికి వెళ్ళారు. అలా వెళ్ళినప్పుడు వాళ్ళకి గంగా నది ఒడ్డున రైభ్యుడనే ఋషి ఆశ్రమం కనిపించింది. ఆ ప్రక్కనే వున్నది భరద్వాజుని ఆశ్రమం.

భరద్వాజుడు, రైభ్యుడు ఇద్దరూ ఎంతో మంచి స్నేహితులు. ఇద్దరూ బాగా చదువుకున్నారు. నదీ తీరాన పక్కపక్కనే ఆశ్రమాలు కట్టుకుని నివసిస్తుండేవారు. రైభ్యుడికి ఇద్దరు కొడుకులు— పరావసు, అర్వావసు.

వాళ్ళిద్దరూ కూడా చక్కగా వేదం చదువుకుని గొప్ప పండితులుగా పేరు పొందారు.

భరద్వాజుడికి ఒక్కడే కొడుకు. అతని పేరు యవక్రీతుడు. యవక్రీతుడికి రైభ్యుడన్నా, ఆయన కొడుకులన్నా గిట్టేది కాదు.

పరావసు, అర్వావసు జనంలో సత్కారాలు పొందడం చూసి యవక్రీతుడు అసూయపడేవాడు. వాళ్ళకన్నా తను గొప్పవాడు కావాలని ఇంద్రుణ్ణి గూర్చి తపస్సు చేశాడు. నిప్పుతో ఒళ్ళంతా మండించుకున్నాడు. ఇంద్రుడికి బాధేసింది. భూలోకానికి వచ్చి "ఎందుకు నాయనా! ఇలాంటి ఘోరమైన తపస్సు చేస్తున్నావు?" అని అడిగాడు.

"ఎవరూ చదవని వేద విద్యలన్నీ నాకు రావాలి. నేను గొప్ప పండితుణ్ణయిపోవాలి. దానికోసం నేనిలా అగ్నిలో దేహాన్ని మండించుకుంటున్నాను. గురువుగారి దగ్గరకు పోవటం, కొన్నాళ్ళు ఆయనకు సేవ చేయటం అవేవీ నాకు కుదరవు. అదేమీ లేకుండా విద్యలన్నీ పొందటానికి తపస్సు చేస్తున్నాను. నన్ను ఆశీర్వదించండి" అని యవక్రీతుడు వేడుకున్నాడు.

అది విని ఇంద్రుడు నవ్వాడు. "పిచ్చివాడా! నీ తెలివి అపమార్గాన పట్టింది. తక్షణమే వెళ్ళి గురువును ఆశ్రయించు. ఆయనవద్ద శుశ్రూషచేసి వేదవిద్యలన్నీ నేర్చుకో. గురువువద్ద విద్య నేర్చుకుంటేనే చదువు అబ్బుతుంది. అది లేకుండా ఏం చేసినా ప్రయోజనంలేదు" అని చెప్పాడు.

కాని యవక్రీతుడికి ఆయన మాటలు నచ్చలేదు. ఇంకా ఘోరమైన తపస్సు చేశాడు. ఇంద్రుడు మళ్ళీ వచ్చి "నాయనా! మూర్ఖంగా ఏ పనీ చెయ్యకూడదు. నీ తండ్రిగారికి వేదాలు తెలుసు. ఆయన నీకు నేర్పుతారు. వెళ్ళి వేద విద్యలన్నీ నేర్చుకో. ఇలా ఒళ్ళు కాల్చుకోవటం మానుకో" అని చెప్పాడు.

యవక్రీతుడికి కోపం వచ్చి "నేను కోరిన వరం కనక మీరు ఇవ్వకపోతే నా శరీరంలోని అవయవాలు ఒక్కొక్కటే నరికి ఈ అగ్నిగుండంలో పడేస్తాను" అన్నాడు.

అలాగే మరింత ఘోర తపస్సు చేయసాగాడు. అలా వుండగా ఒకనాడు యవక్రీతుడు గంగా నదిలో స్నానం చెయ్యడానికి వెళ్ళాడు. అక్కడ ఓ ముసలి బ్రాహ్మణుడు నదిఒడ్డున కూర్చుని పిడికెడు పిడికెడు మట్టి తీసి నదిలోకి విసురుతున్నాడు. అది చూసి యవక్రీతుడు "ఏం చేస్తున్నావు తాతా?" అని అడిగాడు.

"గంగా నదిని దాటటానికి వంతెన కడుతున్నా" అన్నాడు ఆ వృద్ధ బ్రాహ్మణుడు.

అది విని యవక్రీతుడు పెద్దగా నవ్వాడు. "వేగంగా పోయే ప్రవాహానికి ఇలా మట్టితో అడ్డంగా కట్ట వేయడం కుదరని పని. వేరే మార్గం చూడు" అని సలహా ఇచ్చాడు.

"గురువు లేకుండానే, అక్షరాలు చదవకుండానే, కష్టపడకుండానే విద్య రావాలని కొందరు ఎలా తపస్సు చేస్తున్నారో అలాగే నేనూ గంగానదికి మట్టితో వంతెన కడుతున్నా" అని ముసలి బ్రాహ్మణుడు బదులు చెప్పాడు.

అప్పుడు అర్థమైంది; ఆ ముసలి బ్రాహ్మణుడు ఎవరో యవక్రీతుడికి. వెంటనే కాళ్ళమీద పడ్డాడు.

ఇంద్రుడు నవ్వుతూ యవక్రీతుణ్ణి దగ్గరకు తీసుకుని, "పోయి తండ్రిగారి దగ్గర వేద విద్యలు నేర్చుకో అనతికాలంలోనే నువ్వు గొప్పవిద్వాంసుడివి అవుతావు" అని ఆశీర్వదించాడు.

అదీ కథ.



# శోభ సిల్కు చీరెలు

# SHOBHA SILK SAREES

పేరెన్నికగన్న, నాణ్యమైన
కాంచీపురపు సిల్కు చీరెలు కాంచీపురపు ధరలతో

PURE KANCHIPURAM SILK SAREES AT KANCHIPURAM PRICES

## AT

# UNITED INDIA

## యునైటెడ్ ఇండియా షాపులో

ఇవేగాక, మావద్ద పచారీ సామానులు, దినుసులు, పండ్లు
కూరగాయలు కూడా లభించును.

INDIAN GROCERIES, SPICES & FRUITS

143-01 Holly Avenue
Flushing, New York 11355
(718) 359-1959

NEAR HINDU TEMPLE, FLUSHING, NY

(న్యూయార్క్ హిందూ దేవాలయమునకు అతిదగ్గరలో)

# SAPNA SAREES & APPLIANCES

## SALE SALE SALE

**Diwali Sale - Oct. 2nd – 28th at**

## SAPNA SAREES & APPLIANCES

116 East 28TH Street (Between Park & Lexington Avenues)
New York, NY 10016 • (212) 689–6182

**Open 7 Days – Mon.–Sat. 10 am – 7 pm • SUN. 1 – 7 pm**

### APPLIANCES

- Oster Blender plastic 220V ........ $\$32^{99}$
- Oster Rice Cooker 220V 5-cup...... $\$32^{99}$
- Oster Hair Dryer 110/220V......... $\$11^{99}$
- Electric Stove Single 220V......... $\$14^{99}$
- Coffee Grinder 110V Regal ........ $\$11^{99}$
- Hand Mixer HB, Sunbeam 110V .... $\$11^{99}$
- Food Processor 220V Sunbeam .... $\$39^{99}$
- Sunbeam Iron 220V.............. $\$19^{99}$

### MISCELLANEOUS ITEMS

- Blood Pressure Unit LCD.......... $\$29^{99}$
- Blood Pressure Unit (Manual) ...... $\$13^{99}$
- Thermometer Digital ............ $\$5^{99}$
- Gas Lighter .................... $\$2^{99}$
- Plastic Playing Cards 2-pack ....... $\$2^{99}$
- Parker Ball Pen doz. ............. $\$15^{99}$
- Alarm Clock Radio 110/220V Battery back-up $\$14^{99}$
- VHS Tape T-120 (Sony, Panasonic, JVC) .. $\$3^{49}$
- VHS Head Cleaner Wet ........... $\$9^{99}$
- Sony HF 60 Each ................ .69¢
- Nail Clipper ................... .50¢
- Film Kodak 100 – 24 Exp. ......... $\$2^{25}$
- Film Kodak 110 – 24 Exp. ......... $\$2^{25}$
- Wilkinson Blade ................ $\$4^{49}$

### SAREES, SUITINGS

- China Silk Plain Best Quality ....... $\$9^{99}$
- China Silk Print ................. $\$12^{50}$
- High Count Chiffon Print .......... $\$17^{50}$
- Royal Diamond Silk Paloo .......... $\$20^{00}$
- Window Palace Dobby Paloo....... $\$35^{00}$
- Gold High Count Chiffon Paloo ..... $\$35^{00}$
- Computer Silk .................. $\$25^{00}$
- Reshme Patli Paloo w/blouse piece.. $\$35^{00}$
- Shirtings – Poly or Cotton ......... $\$2^{50}$/Yd
- Men's Suitings 100% Poly ........ $\$4^{50}$/Yd
- Salwar/Kamez/Dupetta (3 pc. material) $15–$30
- Salwar/Kamez/Dupetta Material. .... $\$1^{99}$/Yd
- Petticoats ..................... $\$5^{00}$

## Call 689–6182

**for our best sale prices on**

- ☆ Cameras
- ☆ VCR's
- ☆ TV's
- ☆ Watches
- ☆ Stereos
- ☆ Microwave Owens
- ☆ Camcorders
- ☆ Telephones
- ☆ Luggages
- ☆ Cosmetics

**+ many many more items!**

**★ ★ 116 East 28TH Street ★ ★**

(Between Park & Lexington Avenues)
New York, NY 10016
**Tel: (212) 689–6182**

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam
Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service